RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

నిజం మా విజన్

18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :319 సోమవారం , మార్చి 16, 2026, పేజీలు -20 వెల :5/-

## కేటీఆర్ డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధమా?

### టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ సవాల్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి): మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ కేసు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆయన బృందం సమాధానం చెప్పాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజం కోసమే 'ఈగల్' బృందం దాడులు చేస్తోందని, ఇందులో ఎలాంటి రాజకీయం లేదని స్పష్టం చేశారు."కేటీఆర్, ఆయన -మిగతా2లో

## డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం...

### కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. "ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను. -మిగతా2లో

## గచ్చిబౌలిలో ఘనంగా ముగిసిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు

-తెలంగాణ క్రీడా రంగానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిన క్రీడా వేడుక.

-ముగింపు వేడుకలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



(తెలంగాణ పత్రిక ప్రతినిధి): హైదరాబాద్ నగరం మరోసారి అంతర్జాతీయ క్రీడా వేదికగా నిలిచింది. నగరంలోని గచ్చిబౌలి హాకీ స్టేడియం వేదికగా నిర్వహించిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు క్రీడా ప్రపంచాన్ని ఆకట్టుకుంటూ విజయవంతంగా ముగిశాయి. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ పోటీలు కేవలం క్రీడలకే పరిమితం కాకుండా, తెలంగాణ ఆతిథ్యం, నిర్వహణ సామర్థ్యం, క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ప్రపంచానికి చాటి చెప్పాయి. మార్చి 8న జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై పోటీలను ఘనంగా ప్రారంభించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన క్రీడాకారులు, అధికారులు, ప్రేక్షకులతో స్టేడియం కిక్కిరిసిపోయి పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ప్రారంభ వేడుకలు తెలంగాణ సంస్కృతి, -మిగతా2లో



## నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు..



(తెలంగాణ పత్రిక ప్రతినిధి): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలు ఉదయం 11:45 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఈ సారి అసెంబ్లీకి కొత్త గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తొలిసారి రావడం విశేషం. గవర్నర్ ప్రసంగంతో ఉభయ సభలు ప్రారంభం కానున్నాయి. పదిరోజుల పాటు సమావేశాలను నిర్వహించాలనే యోచనలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉంది. సభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని -మిగతా2లో

## ఇరాన్‌పై యుద్ధం ఆపాలి

### ప్రజలపై ఆర్థిక భారం తగ్గించాలి

-ట్రంప్ చెప్పిందానికే తలూపుతున్న బీజేపీ మోడీ

-లేబర్ కోడ్స్ ను రాష్ట్రంలో అమలు చేయమని అసెంబ్లీలో

-కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానం చేయాలి..

-సీపీఎం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

-అటవీ హక్కుల చట్టాలను కాపాడాలి..

-గిరిజనుల సాగు భూములకు పట్టాలివ్వాలి..

-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు బండారి రవికుమార్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి): ఇరాన్‌పై జరుగుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని, ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలు సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని సీపీఎం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ఆదివారం మంచిర్యాల 2

## ఆధారాలు బయటపెడితే నన్ను బదనాం చేస్తారా..

### రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కవిత ధ్వజం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి): సీఎం రేవంత్‌రెడ్డి , హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంక్‌కు మూసీ పరివాహక ప్రాంత భూములను కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. ఇప్పటివరకు మూసీపై కాంగ్రెస్ ప్రభుత్వం డీపీఆర్‌ను ఎందుకు విడుదల చేయట్లేదని -మిగతా2లో

## తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఎర్రబెల్లి స్వర్ణ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ఆదివారం రోజున గాంధీ భవన్ లో మొగిలి సునీత రావు దగ్గరి నుండి బాధ్యతలు స్వీకరించారు. ముఖ్య అతిథులుగా, జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, -మిగతా2లో

## రేవంత్‌రెడ్డి జూనియర్ యోగిలా మారారు..



(తెలంగాణ పత్రిక ప్రతినిధి): సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండున్నర సంవత్సరాల్లో ఒక్క ఇల్లు కట్టలేదు కానీ లక్ష ఇళ్లను కాంగ్రెస్ సర్కార్ కూల్చిందని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి జూనియర్ యోగిలాగా (ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్) మారారని ఎద్దేవా చేశారు. -మిగతా2లో

## మెట్ల దారిన.. మొక్కుల దేవుని చెంతకు!

-శ్రీనివాసగిరిపై భక్తి పారవశ్యం.. భక్తులతో కలిసి నడిచిన మంత్రి పొంగులేటి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి): అధికార ఆడంబరాలు పక్కన పెట్టి.. సామాన్యుడిలా కాలినడకన గిరిశిఖరానికి. భార్య మాధురితో కలిసి స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ వైభవంగా శ్రీనివాసుని కల్యాణం. గోవింద నామస్మరణతో మార్మోగిన పాల్వంచ శ్రీనివాసగిరిని ప్రకృతి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం : మంత్రి హామీ పాల్వంచ : ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీనివాసగిరి భక్తుల కోలాహలంతో నిండిపోయింది. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక 2



## ఖర్గ్ ద్వీపం మరిన్ని దాడులు చేస్తాం: ట్రంప్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి): ఖర్గ్ ద్వీపంలోని చమురు ఎగుమతి కేంద్రంపై మరిన్ని దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. హర్మూజ్ జలసంధి రక్షణ కోసం యుద్ధనౌకలను పంపాలని మిత్రదేశాలను కోరారు. అమెరికా దాడులతో ఖర్గ్ ద్వీపంలోని చాలా భాగం ధ్వంసమైందని, మరిన్ని దాడులు జరగవచ్చని -మిగతా2లో

## మొయినాబాద్ ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసు...

### ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సహా ఆరుగురికి పాజిటివ్




(తెలంగాణ పత్రిక ప్రతినిధి): మొయినాబాద్ లోని అజీజ్ నగర్ ఫామ్‌హౌస్ పై జరిగిన 'ఈగల్' బృందం దాడుల కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. శనివారం రాత్రి జరిగిన డ్రగ్స్ పార్టీలో పాల్గొన్న వారికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా ఆరుగురికి పాజిటివ్ వచ్చినట్లు ఈగల్ బృందం 2

## కేటీఆర్ డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధమా?: టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ సవాల్

**-మొదటిపేజీ తరువాయి:** "కేటీఆర్, ఆయన అనుచరులు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు అనుమానాలు ఉన్నాయి. అవసరమైతే డ్రగ్స్ పరీక్షలకు కేటీఆర్ సిద్ధం కావాలి. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరం పరీక్షలు చేయించుకుందాం" అని ఆయన సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం కృషి చేస్తున్నారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోయిందని ఆరోపించారు.

## డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం... కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

**-మొదటిపేజీ తరువాయి:** మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ డ్రగ్స్ టెస్టుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. శనివారం రాత్రి మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేయగా, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహా ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలపై స్పందించిన కేటీఆర్.. డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌పై శనివారం రాత్రి ఈగిల్ బృందం దాడి చేయగా, టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. పట్టుబడిన వారిని ఈగిల్ బృందం మొయినాబాద్ పోలీసులకు అప్పగించింది.

## నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు.. చర్చించే అంశాలివే..

**-మొదటిపేజీ తరువాయి:** అసెంబ్లీ సమావేశాల్లో పలు కీలక అంశాలను చర్చించడానికి తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. వాటిలో ప్రధానంగా:
-గిగ్ వర్కర్ల కొత్త చట్టం: గిగ్ వర్కర్లు హక్కుల పరిరక్షణ కోసం కొత్త చట్టానికి మద్దతుపై చర్చించనున్నారు. -విద్యా విధానం: విద్యారంగంలో కొత్త విధానాల అమలు, మార్పులు, బడ్జెట్ కేటాయింపులపై చర్చ. -సోషల్ మీడియా కట్టడి: ఫేక్ న్యూస్, హార్మ్ కంటెంట్ నియంత్రణపై చట్టపరమైన చర్చ. -మూసీ నది ప్రక్షాళనపై చర్చ. -నదీ జలాల అంశంపై చర్చ. -కాళేశ్వరం ప్రాజెక్టు: ఈ ప్రాజెక్ట్ పనులు, సీబీఐ మౌన పరిస్థితులు, రియల్టీ పరిశీలన.
ఈ సమావేశాల్లో ఆవిష్కరణలు, చట్టాలపై చర్చలు, పౌర సంక్షేమానికి సంబంధించి నిర్ణయాలను తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది.

### తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఎర్రబెల్లి స్వర్ణ

**-మొదటిపేజీ తరువాయి:** ముఖ్య అతిథులుగా, జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మంత్రులు, తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కమలాక్షి రాజన్, మయూరి సింగ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ ఒక దేశం లేదా రాష్ట్రం నిజంగా అభివృద్ధి చెందిందా లేదా అన్నది అక్కడి మహిళల స్థితిని బట్టి తెలుస్తుందని చాలా మంది మహిళలు బలంగా ఉంటే సమాజం బలంగా ఉంటుంది. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యలో ముందుకు వెళితేనే రాష్ట్రం నిజమైన అభివృద్ధి సాధిస్తుంది అన్నారు.

## రేవంత్‌రెడ్డి జూనియర్ యోగిలా మారారు.. హరీశ్‌రావు సెటైర్లు

**-మొదటిపేజీ తరువాయి:** బుల్డోజర్లతో ఇళ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహించారు. కేసీఆర్‌ది అభివృద్ధి మంత్రం అయితే రేవంత్‌రెడ్డిది విధ్వంసమని ఆరోపించారు. ముషీరాబాద్ భోలక్‌పూర్‌లో అంజుమన్ గర్ల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ముస్లిం మహిళలకు రేషన్ కిట్స్ అందజేశారు. హరీశ్‌రావు వెంట ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్సీ సలీం ఉన్నారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడారు. మైనార్టీ నాయకులు సలీం రూ.10వేలతో కిట్లను పంపిణీ చేశారని హరీశ్‌రావు ప్రశంసించారు. కేసీఆర్ నిరుపేదల గురించి ఆలోచించి షాదీ ముబారక్ పథకంతో లక్ష రూపాయలను అందించేవారని ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక షాదీముబారక్‌ను అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో ఒక్క మంచి పనైనా చేశారా..? అని ప్రశ్నించారు. ఇమామ్, మోజమ్‌లకు వేతనం పెంచుతామన్నారని, తులం బంగారం ఇస్తామన్నారని.. ఏ ఒక్కటి అయినా ఇచ్చారా.? అని నిలదీశారు. కేసీఆర్ హయాంలో తాగునీటి ఇబ్బందులు పరిష్కరించామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలందరూ ఇబ్బందుల్లో ఉన్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ కిట్ మాయం.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ కిట్ ఎందుకు మాయమైందని హరీశ్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ హయాంలో కరోనా సమయంలో కూడా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకున్నామని గుర్తుచేశారు. ప్రజలందరి దయ, అల్లా దయతో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, మళ్లీ మంచి రోజులు రావాలని ఆకాంక్షించారు. రంజాన్ నెల పవిత్ర మాసమని ఏదైనా కోరుకుంటే జరుగుతుందని చెప్పుకొచ్చారు. నేడు ప్రపంచమంతా యుద్ధ వాతావరణంలో ఉందని తెలిపారు. సిలిండర్ దొరకడం లేదని.. నిత్యావసర ధరలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరి ఇబ్బందులు తొలగిపోవాలని దేవుడిని ప్రార్థించాలని అన్నారు. మళ్లీ అందరికీ మంచి రోజులు రావాలని కోరుకుందామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## గచ్చిబౌలిలో ఘనంగా ముగిసిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు

**-మొదటిపేజీ తరువాయి:** ఆగస్టు 14 నుంచి 30 వరకు నేథర్లండ్స్ , బెల్జియం దేశాల్లో జరగబోయే మహిళల హాకీ ప్రపంచ కప్ పోటీలకు అర్హత సాధించేందుకు ఈ మ్యాచ్లు నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో భారత్‌తో పాటు ఆస్ట్రియా , ఇంగ్లాండ్ , ఇటలీ , కొరియా, స్కోట్లాండ్ , ఉరుగ్వే వేల్స్ వంటి దేశాల జట్లు పాల్గొన్నాయి. ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతూ ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ప్రపంచంలోని విభిన్న దేశాల ఆటగాళ్లు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు ఈ పోటీల నిర్వహణలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అత్యంత శ్రద్ధతో పని చేసింది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఆధునిక ఆస్ట్రోటర్ఫ్‌ను ఏర్పాటు చేశారు. స్టేడియం పరిసరాలను అంతర్జాతీయ మ్యాచ్‌లకు అనువుగా అభివృద్ధి చేసి, ప్రేక్షకులకు ఉత్తమ వీక్షణ అనుభూతి కలిగించేలా అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. విదేశీ జట్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భద్రత, వసతి, రవాణా, వైద్య సేవలు వంటి అన్ని అంశాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతి జట్టుకు ప్రత్యేక లైసన్ ఆఫీసర్లను నియమించి వారి అవసరాలను సమన్వయం చేశారు. హాకీ ఇండియా ప్రతినిధులతో కలిసి ప్రతి అంశాన్ని పర్యవేక్షిస్తూ పోటీల నిర్వహణను విజయవంతం చేశారు. హైదరాబాద్‌కు విచ్చేసిన క్రీడాకారులు, సాంకేతిక నిపుణులు, అధికారులు తెలంగాణ ఆతిథ్యంపై ప్రశంసలు కురిపించారు. నగర ప్రజల ఆత్మీయత, నిర్వహణలో చూపిన నిబద్ధత తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని వారు పేర్కొన్నారు. ఉత్సాహంగా పాల్గొన్న రాష్ట్ర నాయకత్వం. ఈ పోటీలకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ మద్దతు అందించింది. ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ముగింపు వేడుకలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ భారత క్రికెటర్ , ప్రజాప్రతినిధి మహమ్మద్ అజహరుద్దీన్ తదితరులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా పెద్ద సంఖ్యలో ఈ పోటీలను వీక్షించారు. ప్రత్యేక ముఖ్య కార్యదర్శులు జయేశ్ రంజన్, సవ్యసాచి ఘోష్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సంస్థల సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్ డీజీపీ శివధర్ రెడ్డి, సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక టీజీఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, సింగరేణి సంస్థల పర్సనల్ ఆఫీసర్ భార్గవ్ పాత్రో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సృజన తదితరులు హాజరయ్యారు. క్రీడా ప్రముఖుల ఆదరణ. ఈ పోటీలకు పలువురు ప్రముఖ క్రీడాకారులు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ట్రిపుల్ ఒలింపియన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత ముకేశ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని యువ క్రీడాకారులను ప్రోత్సహించారు. తెలంగాణకు చెందిన మహిళా క్రీడాకారిణులు నిధి కుల్లర్, ఎండల సౌందర్య, అర్జున అవార్డు గ్రహీతలు ఇషా సింగ్, దీప్తి జీవన్ జీ, అథ్లెట్ సత్తి గీత వంటి క్రీడా ప్రముఖులు ఈ పోటీలకు హాజరయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు మాజీ హాకీ క్రీడాకారులు కూడా స్టేడియానికి విచ్చేసి మ్యాచ్‌లను వీక్షించారు. ప్రేక్షకులతో కళకళలాడిన స్టేడియం ఈ పోటీలకు ప్రేక్షకుల స్పందన విశేషంగా కనిపించింది. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చేపట్టిన విస్తృత ప్రచారం వల్ల యువత పెద్ద సంఖ్యలో స్టేడియానికి తరలి వచ్చారు. హాకీ మ్యాచ్లకు టికెట్లు పెద్దఎత్తున అమ్ముడుపోవడం ఈ క్రీడకు ఉన్న ఆదరణను తెలియజేసింది. ఆన్‌లైన్ టికెట్ వ్యవస్థ ద్వారా ప్రేక్షకులు సులభంగా టికెట్లు కొనుగోలు చేసి మ్యాచ్‌లను వీక్షించారు. మ్యాచ్‌ల మధ్య విరామ సమయంలో నిర్వహించిన లేజర్ షో, సంగీత కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. దీంతో స్టేడియం మొత్తం ఒక క్రీడా ఉత్సవంలా మారింది. తెలంగాణ క్రీడా రంగానికి కొత్త మైలురాయి. ఈ పోటీల విజయవంతమైన నిర్వహణకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలాదేవి నేతృత్వంలో స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, హాకీ ఇండియా ప్రతినిధులు, అంతర్జాతీయ హాకీ సమాఖ్య అయిన ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ (ఫీ×ం) మధ్య ఉన్న సమన్వయం కీలకంగా నిలిచింది. అంతర్జాతీయ ప్రమాణాలతో పోటీలను నిర్వహించడం ద్వారా తెలంగాణ రాష్ట్రం క్రీడా రంగంలో తన సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ క్రీడా పోటీలకు హైదరాబాద్ కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గచ్చిబౌలిలో జరిగిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు తెలంగాణ క్రీడా చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచాయి. ఈ పోటీల ద్వారా రాష్ట్రం క్రీడల అభివృద్ధికి ఎంత ప్రాధాన్యం ఇస్తోందో ప్రపంచానికి తెలిసింది. క్రీడాకారుల ప్రతిభ, ప్రేక్షకుల ఉత్సాహం, ప్రభుత్వ సహకారంకలిసి ఈ పోటీలను ఒక విశేషమైన క్రీడా పండుగగా మార్చాయి. భవిష్యత్తులో కూడా ఇటువంటి అంతర్జాతీయ పోటీలు హైదరాబాద్‌లో మరింతగా నిర్వహించబడాలని క్రీడాభిమానులు ఆశిస్తున్నారు.

## ఇరాన్‌పై యుద్ధం ఆపాలి--ప్రజలపై ఆర్థిక భారం తగ్గించాలి..

**-మొదటిపేజీ తరువాయి:** ఇరాన్‌పై జరుగుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని, ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలు సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని సీపీఎం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు.ఆదివారం మంచిర్యాల పట్టణంలోని సిఎంఆర్ షాపింగ్ మాల్ పైభాగంలో సీపీఎం మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...ప్రపంచంలో అమెరికా,ఇజ్రాయెల్ దేశాలు కలిసి ఇరాన్‌పై యుద్ధం కొనసాగిస్తూ బాంబులతో ప్రజలను హతమారుస్తున్నాయని అన్నారు.ఈ యుద్ధాల ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై పడుతుందని,దాని ప్రభావం భారత్‌లోని సామాన్య ప్రజలపై కూడా కనిపిస్తోందన్నారు.యుద్ధం కారణంగా చమురు,గ్యాస్ సరఫరా దెబ్బతింటోందని, తద్వారా పెట్రోల్,డీజిల్,వంటనూనెల ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు.ఇప్పటికే కోడిగుడ్ల ఎగుమతులు,గ్రానైట్ ఎగుమతులు తగ్గిపోయాయని తెలిపారు.అయినప్పటికీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పిన విధానాలకు తలొగ్గుతూ ప్రజల ప్రయోజనాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.ప్రపంచంలో కొద్దిమంది ధనవంతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఆరోపించారు.పెద్ద కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వ, అటవీ భూములను చౌకగా కట్టబెడుతూ,పేదలకు మాత్రం ఒక సెంటు భూమి కూడా ఇవ్వడం లేదన్నారు.ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారి రవి కుమార్ మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరచడానికి కుట్ర చేస్తోందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో పేదలు, గిరిజనులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని,లేకపోతే వారి హక్కుల కోసం సీపీఎం పార్టీ పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య,ఎండి అబ్బాస్, రవీందర్,భూపాల్,జిల్లా కార్యదర్శి సంకె రవి,కె.అశోక్,ఏ.పున్నం,జి.ప్రకాష్, బి.చందు,దుంపల రంజిత్ కుమార్, కె.లింగన్న,డి.రాజారాం,మల్లీశ్వరి,ఉమారాణి,నిర్మల్ జిల్లా నాయకులు నూతన కుమార్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మెట్ల దారిన.. మొక్కుల దేవుని చెంతకు!

**-మొదటిపేజీ తరువాయి:** ఈ పుణ్యకార్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన భార్య మాధురితో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. సామాన్య భక్తుడిలా ఈ వేడుకలో అందరినీ ఆకట్టుకున్న ప్రధానాంశం మంత్రి పొంగులేటి దంపతుల రాక. . సామాన్యుడిలా భక్తుల 1,600 మెట్లను కాలినడకన ఎక్కుతూ గిరిశిఖరానికి చేరుకున్నారు. దారి పొడవునా గోవింద నామస్మరణ చేస్తూ, తనను పలకరించిన భక్తులకు చిరునవ్వుతో సమాధానమిస్తూ ముందుకు సాగారు. దేవుని దగ్గర అందరూ సమానమే అని ఆయన చాటిచెప్పారు.లోక కల్యాణం కోసం 'సిరి' కల్యాణం.. ఆలయానికి చేరుకున్న మంత్రి దంపతులకు ఆలయ కమిటీ ఘనస్వాగతం పలికారు. స్వామివారికి మంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన కళ్యాణ వేడుకను భక్తిశ్రద్ధలతో వీక్షించారు. పండితులు వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పర్యాటక ప్రాంతంగా శ్రీనివాసగిరి. దర్శనం తర్వాత మంత్రి మాట్లాడుతూ.. "ప్రకృతి ఒడిలో ఉన్న శ్రీనివాసగిరిని దర్శించుకోవడం నా అదృష్టం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అటవీ శాఖ అధికారుల సహకారంతో ఈ క్షేత్రాన్ని గొప్ప 'ఎకో టూరిజం' (ప్రకృతి పర్యాటక) కేంద్రంగా తీర్చిదిద్దుతాం. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తాం" అని చెప్పారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.

## ఆధారాలు బయటపెడితే నన్ను బదనాం చేస్తారా.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కవిత ధ్వజం

**-మొదటిపేజీ తరువాయి:**
**మూసీపై ప్రజెంటేషన్‌కు ఎందుకు పిలవలేదు..**
ఆరు నెలల తర్వాత దాదాపు రూ.1400 కోట్ల అంచనా ఎందుకు పెరిగిందని కవిత నిలదీశారు. జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి ఎంత ఖర్చు అవుతుందో.. ఆ ఖర్చు మొత్తం సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి నుంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్టు ప్రజెంటేషన్‌కు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు, మంత్రులను పిలిచారని అన్నారు. కానీ మూసీలో ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులను ప్రజెంటేషన్‌కు ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణలో చిన్న మోదీలా.. రేవంత్‌రెడ్డి వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. మూసీ పేరుతో సీఎం గ్రాఫిక్స్ చూపెట్టారని సెటైర్లు గుప్పించారు. 16 నాలాల నుంచి మూసీలోకి మురుగు నీరు వస్తోందని చెప్పుకొచ్చారు. నగరంలో ఉన్న వ్యర్థాలన్నీ మూసీలోకి వెళ్తున్నాయని తెలిపారు. అరాచకం చేస్తున్నారు.. హైడ్రాతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి అరాచకం చేస్తున్నారని కవిత ఆగ్రహించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఇప్పటివరకు ఆరు ఫిర్యాదులు చేశామని ప్రస్తావించారు. హైడ్రా కమిషనర్, ప్రభుత్వంపై పరువు నష్టం దావా వేస్తానని అన్నారు. నాలాలు ఆక్రమించి విల్లాలు కడుతున్న సంస్థ తమ పరిధిలోకి రాదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఎలా చెబుతున్నారని ఫైర్ అయ్యారు. సిగ్గు లేకుండా రంగనాథ్ హైడ్రా వీడియోలు తీసి పెడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇష్టం వచ్చినట్లుగా వీడియోలు పెడుతున్నారని.. మీరేమైనా కంటెంట్ రైటర్లా ...? అని ధ్వజమెత్తారు.

## మొయినాబాద్ ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసు...

**-మొదటిపేజీ తరువాయి:** ఎస్పీ గిరిధర్ ధృవీకరించారు. మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్‌తో పాటు రితేష్ రెడ్డి, నమిత్, కౌశిక్ రవి, అర్జున్ రెడ్డిలకు పాజిటివ్ వచ్చిందని ఆయన వెల్లడించారు. శనివారం రాత్రి 11 గంటల సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఈ ఫామ్‌హౌస్‌పై దాడులు నిర్వహించారు. అక్కడ ఒక మహిళ సహా మొత్తం 11 మంది ప్రముఖులు ఉన్నట్లు గుర్తించారు. ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్‌కు తొలుత నిర్వహించిన ర్యాపిడ్ టెస్ట్‌లో నెగిటివ్ వచ్చినప్పటికీ, తదుపరి రక్త పరీక్షల్లో పాజిటివ్ అని తేలిందని ఎస్పీ చెప్పారు. ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ వినియోగించినట్లు శాస్త్రీయ ఆధారాలు లభించడంతో పోలీసులు కేసు విచారణను వేగవంతం చేశారు.

## ఖర్గ్ ద్వీపం మరిన్ని దాడులు చేస్తాం: ట్రంప్

**-మొదటిపేజీ తరువాయి:** ఖర్గ్ ద్వీపంలోని చమురు ఎగుమతి కేంద్రంపై మరిన్ని దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. హార్ముజ్ జలసంధి రక్షణ కోసం యుద్ధనౌకలను పంపాలని మిత్రదేశాలను కోరారు. అమెరికా దాడులతో ఖర్గ్ ద్వీపంలోని చాలా భాగం ధ్వంసమైందని, మరిన్ని దాడులు జరగవచ్చని అన్నారు. శనివారం ఆయన జాతీయ మీడియాతో మాట్లాడారు. ఖర్గ్ ద్వీపంపై మరిన్ని దాడులు జరగొచ్చని ట్రంప్ అన్నారు. ఇప్పటికే తమ దళాలు జరిపిన దాడుల్లో అక్కడ చాలా భాగం ధ్వంసమైందన్నారు. కానీ, సరదాగా తాము మరికొన్ని సార్లు దాన్ని లక్ష్యంగా చేసుకుంటామని బెదిరింపు వ్యాఖ్యలు చేశారు. యుద్ధం ముగింపునకు సంబంధించి ఒక ఒప్పందం కోసం చర్చలకు ఇరాన్ సిద్ధంగా ఉందని ట్రంప్ తెలిపారు. అయితే, అందుకు ప్రతిపాదించిన షరతులు సరిపోవని అన్నారు. యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో చర్చలు ప్రారంభించేందుకు మధ్యప్రాచ్య మిత్రదేశాలు చేసిన ప్రయత్నాలను ట్రంప్ యంత్రాంగం తిరస్కరించిందని సంబంధిత వర్గాలు మీడియాకు తెలిపాయి.

# ఇఫ్తార్ విందులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి

తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మార్చి15..

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లిలో గల ఓ ఫంక్షన్ హాల్ లో అధికారికంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. నిర్వహించిన దువాలో పాల్గొని, అనంతరం ఉపవాస విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ అనేది కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాకుండా, మనస్సును పరిశుభ్రం చేసుకునే ఆత్మపరిశీలన కాలమని అన్నారు. ఉపవాసం ద్వారా నియమం, సహనం, క్రమశిక్షణ పెంపొందుతాయని, పేదల పట్ల కరుణాభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. దానధర్మాలు, సహనశీలత, సోదరభావం వంటి విలువలు ఈ పవిత్ర మాసంలో మరింత ఆవిష్కృతమవుతాయని చెప్పారు. అలాగే అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాషా, తూము శరత్ రెడ్డి, ఎంఐఎం పట్టణ అధ్యక్షులు ఇలియాస్ అలీ, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు హామీ ఇచ్చిన 24 వేల తక్షణమే ఇవ్వాలి కంచర్ల జమలయ్య

– కొత్తగూడెంలో ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం డ్రైవర్ల సమస్యల పై డీఎస్పీని కలుస్తామని హామీ

కొత్తగూడెం, మార్చి 15 (తెలంగాణ పత్రిక):

ఆటో డ్రైవర్లకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని తెలంగాణరాష్ట్ర ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక శేషగిరి భవనంలో కొత్తగూడెం పట్టణ ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ముఖ్యుల సమావేశం పట్టణ అధ్యక్షుడు అబ్బులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కంచర్ల జమలయ్య మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం ఇస్తామని ప్రభుత్వం ఎన్నికల సమయం లో హామీ ఇచ్చిందని తెలిపారు. రెండు సంవత్సరాలుగా ఆ హామీ అమలు కాలేదని, అందువల్ల బకాయిగా ఉన్న 24 వేల రూపాయలను తక్షణమే ఆటో డ్రైవర్లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే మహాలక్ష్మి పథకం అమలు వల్ల ఇప్పటికే ఆటో డ్రైవర్లు ఆర్థికంగా నష్టపోతున్నారని, దీనికి తోడు పోలీసులు ఆటోలపై ఫోటోలు తీసి ఫైన్లు విధించడం వల్ల డ్రైవర్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. కొత్తగూడెం పట్టణంలో మెయిన్ హాస్పిటల్‌కు వెళ్లేందుకు సూపర్ బజార్ వద్ద గతంలో ఏర్పాటు చేసిన యూటర్న్‌ను పోలీసులు మూసివేయడం సరైన విధానం కాదని, దానిని తిరిగి ప్రారంభించాలని




పోలీసు అధికారులను కోరారు. ఆటో డ్రైవర్ల సమస్యల పై సోమవారం ఉదయం 9 గంటలకు కొత్తగూడెం డీఎస్పీని కలిసి చర్చించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని కంచర్ల జమలయ్య ఆటో డ్రైవర్లకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బత్తుల సత్యనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఆరెల్లి కృష్ణ, విజ్జి, పాషా గౌస్, మంద శీను, అమ్మా శీను, చింటూ, జలీల్, బొడ్డు శీను, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి ఆత్మహత్య వేధింపుల ఆరోపణలతో కలకలం

– పాఠశాల సిబ్బంది మానసిక ఒత్తిడే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణలు ఘటన పై పోలీసులు దర్యాప్తు

కొత్తగూడెం ఆర్ సి , మార్చి 15 తెలంగాణ పత్రిక ప్రతినిధి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుని స్థానికంగా కలకలం రేపింది. పదో తరగతి చదువుతున్న నితీష్ (15) అనే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కుటుంబ సభ్యులను, స్థానికులను తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటనకు పాఠశాల సిబ్బంది మానసిక వేధింపులే కారణమని విద్యార్థి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వివరాల ప్రకారం కొత్తగూడెం పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీలో అద్దె ఇంట్లో నివసిస్తున్న మౌనిక అనే మహిళ తన కుమారుడు నితీష్‌తో కలిసి జీవనం సాగిస్తోంది. మౌనిక స్థానికంగా ఒక టైలర్ షాపులో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నట్లు సమాచారం. వీరి స్వస్థలం ముత్యాలంపాడు ప్రాంతమని కుటుంబ సభ్యులు తెలిపారు. నితీష్ కొత్తగూడెంలోని లక్ష్మీదేవిపల్లి ప్రాంతంలో ఉన్న ఒక ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నట్లు తెలిసింది. పాఠశాలలో జరిగిన ఒక ఘటనను కారణంగా చూపుతూ క్లాస్ టీచర్ మరియు ప్రిన్సిపాల్ విద్యార్థిని తరచూ మందలించడంతో పాటు మానసికంగా వేధించారని విద్యార్థి బంధువులు ఆరోపించారు. అలాగే ఒక బ్రాంచ్ నుంచి మరొక బ్రాంచ్‌కు బదిలీ చేయడం, ఇతర విద్యార్థులతో మాట్లాడకుండా ఒంటరిగా ఉండేలా పరిస్థితులు సృష్టించారని, పదో తరగతి పరీక్షలకు సంబంధించిన సుమారు రూ.10 వేల ఫీజు పెండింగ్ ఉందని హాల్ టికెట్ విషయంలో కూడా ఒత్తిడి తీసుకువచ్చారని వారు పేర్కొన్నారు. ఈ పరిస్థితులతో విద్యార్థి తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లోనే ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా, విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలుగులోకి తేవాలని స్థానికులు,






తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులపై అధిక చదువు ఒత్తిడి, కఠిన వైఖరి వంటి అంశాలపై ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పోడ్చన్‌పల్లి తండా వద్ద బొమ్మ బొరుసు ఆడుతున్న 10 మంది కేసు నమోదు

– 20,040 నగదు, 10 మొబైల్ ఫోన్లు స్వాధీనం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు..

పాపన్నపేట్, ప్రతినిధి మార్చి 14:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట్ మండలంలోని పోడ్చన్‌పల్లి తండా సమీపంలో బొమ్మా బొరుసు ఆడుతున్న 10 మందిని పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా, కొంతమంది వ్యక్తులు జూదం ఆడుతున్నట్లు గుర్తించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో మదారి లింగం, జుకంటి బాబు, జిలకర సాయిలు, వడ్డే సాయిలు, బుచ్చం రాజు, షేక్ రఫీ, గోవింద్ ఆంజనేయులు, తాడేపు సంతోష్, బోడ వినోద్, కొమ్ముల అనిల్ ఉన్నారు. వారి వద్ద నుంచి 20,040 నగదు మరియు 10 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన పై పాపన్నపేట్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, జూదాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని



హెచ్చరించారు. జూదం కారణంగా కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు సమాజంలో చెడు ప్రభావం పడుతుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలను కోరారు. అక్రమ కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారని ఆయన పేర్కొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

– సుజాతనగర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ నాయక్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి,15

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజులు పేరుతో మరోసారి అబద్ధాలతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తోందని సుజాతనగర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ నాయక్ విమర్శించారు. రెండు సంవత్సరాల క్రితం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అప్పట్లో ప్రజాపాలన పేరుతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి ఆరు పథకాల పేరిట లక్షలాది దరఖాస్తులు స్వీకరించిందన్నారు. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు, ఇచ్చిన హామీలను మరిపించేందుకు ఇప్పుడు ప్రగతి ప్రణాళిక పేరుతో మరో నాటకానికి తెరతీసిందన్నారు. ఇప్పటికైనా ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు నిలదీయాలని బీఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ నాయక్ పిలుపునిచ్చారు.



# ప్రాణం తీసిన అతివేగం అదుపు తప్పి రోడ్డు ప్రక్కన విద్యుత్ స్థంబానికి డీకొన్న బైక్



తెలంగాణ పత్రిక జహీరాబాద్ (ప్రతినిధి) మార్చ్ 15,

కర్ణాటక రాష్ట్రంలోని కర్కనెల్లి గ్రామం వాసి అయిన చంద్రప్ప(45) ద్విచక్ర వాహనం దాని పై తన స్వగ్రామం నుండి జహీరాబాద్‌కు వస్తుండగా మార్గ మధ్యంలో మల్ చెల్మా తాండ శివారులో అతివేగంగా తన బైక్ ను నడుపుతూ వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కన గల విద్యుత్ స్తంభానికి ఢీకొనగా తీవ్ర రక్త గాయాలు కావడం జరిగింది. దగ్గరలో ఉన్న వ్యక్తులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రి జహీరాబాద్ తరలించగా డ్యూటీ డాక్టర్ గారు పరిశీలించి చనిపోయినట్టు తెలిపారు. మృతుని భార్య సంకోలే జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టడం జరిగింది అని జహీరాబాద్ రూరల్ ఎస్.ఐ కాశీనాథ్ గారు తెలిపారు.

# అనుమతులు లేని ఇసుక టిప్పర్ పట్టివేత

పాపన్నపేట, ప్రతినిధి మార్చి 15:(తెలంగాణ పత్రిక)

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ ను పట్టుకొని ఠాణాకు తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.మెదక్ వైపు నుంచి బొడ్మట్ పల్లి వైపు ఎలాంటి అనుమతులు లేకుండా టిప్పర్ ఇసుక రవాణా చేస్తుందని నమ్మదగిన సమాచారం రావడంతో ఆదివారం ఉదయం సమయంలో సిబ్బందితో కలిసి వెళ్లి పాపన్నపేట గ్రామ శివారులో ఒక టిప్పర్ ను పట్టుకొని



పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కుర్తివాడ బీఆర్ఎస్ నాయకులు



పాపన్నపేట, ప్రతినిధి మార్చి 15:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండలం కుర్తివాడ గ్రామానికి చెందిన పొట్లోళ్ల ఆశయ్య నిన్న రాత్రి మరణించడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఆశయ్య మృతి పట్ల సానుభూతి తెలియజేస్తూ, దహన సంస్కారాల కోసం 5000/-(ఐదు వేలు) రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మన్నే వెంకటేశం, సిద్ధిరామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ స్రవంతి శ్రీనివాస్ కె. రాజయ్యసార్, బాల్ రెడ్డి సార్, మాజీ ఉప సర్పంచ్ పోతాగౌడ్, మోహన్ రావు,వార్డ్ మెంబర్ రాజు, వడ్ల మధు,కిరణ్ పుట్టి,కంది అభి, కదూరి మోహన్,సంజీవులు టి స్ పి డి సి ల్, ఆర్కెలా విల్సన్, రఫీయొద్దీన్ మన్నే దత్తు బొబ్బిడి సంతు,స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి...



పాపన్నపేట, ప్రతినిధి మార్చి 14:(తెలంగాణ పత్రిక)

ద్విచక్ర వాహనాలు ఎదురుగా ఢీ కొన్న ఘటనలో గాయాలపాలై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాపన్నపేట గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం యూసుఫ్ పేట గ్రామానికి చెందిన తుడం నాని(22) అదే గ్రామానికి చెందిన అర్కెల చిన్నతో కలిసి బైక్ పై అరెకెల గ్రామానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా పాపన్నపేట గ్రామ శివారులోకి రాగానే ఎదురెదురుగా మరో బైక్ ఢీకొన్నాయి. దీంతో బైక్ వెనకాల కూర్చున్న నానికి తలకి తీవ్రగాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి అంబులెన్స్‌లో తరలించగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## హెచ్.పీ దీక్షిత్ గ్యాస్ యజమాని ఆదినారాయణ. గ్యాస్ తీసుకునే వినియోగదారులకు విజ్ఞప్తి



తెలంగాణ పత్రిక రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం. మార్చి 15..

బోధన్ మండలంలోని హెచ్.పీ దీక్షిత్ గ్యాస్ యజమాని ఆదినారాయణ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి నాకు రోజుకి ఒక గ్యాస్ బండి వస్తుంది అందులో.504. సిలిండర్లు మాత్రమే వస్తాయి కాబట్టి రోజుకు 2000 మంది 3000 మంది బుక్ తీసుకొని మాసిలిండర్ అయిపోయింది సిలిండర్ కావాలంటే ఎక్కడినుండి ఇవ్వాలి మీరు బుక్ చేసిన తర్వాత ఓటిపి వస్తే ఓటీపీ నెంబర్ పట్టుకొని బుక్ తీసుకొని వస్తే మీకు సిలిండర్ తప్పనిసరిగా ఇస్తాం అది మీ గల్లీలోకే వస్తుంది మీ ఊర్లోకి వస్తుంది కొంతమంది అనవసరమైన వ్యక్తులు బుక్ తీసుకొని మకు సిలిండర్ ఇవ్వండి అంటూ వస్తున్నారు ఇవ్వగలుగుతాను నా దగ్గర సిలిండర్లు ఉంటే కదా ఇచ్చేది అనవసరమైన వ్యక్తులు చెప్పిన మాటల విని గ్యాస్ బుక్ తీసుకొచ్చి మా గ్యాస్ కావాలి ఇవ్వండి అంటే ఎక్కడి నుంచి ఇవ్వాలి అర్థం చేసుకోండి నాకు వచ్చేది 5 04.సిలిండర్లు ఒక రోజుకి నేను ఇవ్వవలసింది 504 సిలిండర్లు ఓటిపి ఉన్న వాళ్లకు ఇస్తాను గ్యాస్ ఎటువంటి కొరతలేదు దయచేసి పట్టణ ప్రజలు మరియు గ్రామీణ ప్రాంత ప్రజలు ఎవరో చెప్పిన మాటలు విని లేదా టీవీలో వచ్చిన ట్రోలింగ్ చూసి మీరు గ్యాస్ దొరకదు అని అపోహ మరిచిపొండి తప్పనిసరిగా మీకు గ్యాస్ దొరుకుతుంది ఎవరు చెప్పిన మాటలు వినకూడదని మీరు గ్యాస్ బుక్ చేసిన ఓటీపీ నంబర్ ఉంటే మీకు తప్పనిసరిగా నేను గ్యాస్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను దయచేసి నన్ను అర్థం చేసుకోండి అంటూ దీక్షిత్ గ్యాస్ యజమాని ఆదినారాయణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు ఘన సన్మానం



దేవరుప్పుల, మార్చి 15 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులను ఆదివారం ఆయా గ్రామ సర్పంచులు ఘనంగా సన్మానించారు. ప్రతి నిత్యం క్రమం తప్పకుండా గ్రామాన్ని అన్ని విధాల శు ద్ధి చేస్తున్న కార్మికులను ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికులకు సన్మానం చేయాలనే ఆదేశాల మేరకు ఆయా గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కలిసి కార్మికులను ఘనంగా సన్మానించారు.కామారెడ్డి గూడెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ చింత రవి, పంచాయతీ కార్యదర్శి మాహమ్మద్ రిజ్వాన్ సీరాజ్ ఉప సర్పంచ్ పులిపంపుల భాస్కర్, వార్డు సభ్యులు చింత లక్ష్మయ్య, సీతారాంపురం లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బసవ ఎలేంద్ర, ఉప సర్పంచ్ కుమార్, ఏఎన్ఎం సరిత తదితరులు పాల్గొన్నారు.

## సిఐటీయూ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శిగా రవినాయక్ ఎన్నిక

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 15:(తెలంగాణ పత్రిక):-



నల్లగొండలో 14వ తేదీ జరిగిన సిఐటియు జిల్లా 13వ మహాసభలలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గా రవినాయక్ ఎన్నిక కావడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా ఎన్నిక కు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాల పై సమరశీల పోరాటాలకు కార్మికులను సమీకరిస్తాం అని వారు పేర్కొన్నారు. ఆయన ఎన్నిక పట్ల పలువురు కార్మిక సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ పాలకులు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. కార్మికుల హక్కులను హరించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. కార్మికులను ఐక్యంగా సమీకరించి సమరశీల పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం సిఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

# 2027 జనాభా లెక్కలు దేశాభివృద్ధికి కీలకం





- మొదటిసారి డిజిటల్ పద్ధతిలో జనగణన
- మండలంలో తాసిల్దార్, మున్సిపాలిటీలో కమిషనర్ ఛార్జ్ అధికారులు
- మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 15 మార్చి

2027 జనాభా లెక్కలు ప్రభుత్వ పథకాల అమలుకు కీలకం కావడంతో, అధికారులు పూర్తి అవగాహనతో, క్షేత్రస్థాయిలో బాధ్యతగా పని చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు.జిల్లాలో జనాభా గణన2027 సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆర్డీవోలు మెదక్ రమాదేవి, తూప్రాన్ జై చంద్రారెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, డీఎఫ్ఓ జోజి గణన అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ నగేష్ ఆదివారం. ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జనాభా గణనను సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.ఈ జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇళ్ల జాబితా) గృహాల గణన మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు, రెండో దశలో జనాభా గణన 2027 ఫిబ్రవరిలో జరుగుతుందని వివరించారు. మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారన్నారు. మండలంలో తాసిల్దార్, మున్సిపాలిటీలో కమిషనర్ చార్జ్ వ్యవహరిస్తారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రణాళికలు రూపొందించడానికి జనాభా గణన ద్వారా లభించే గణాంకాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈసారి జరగనున్న జన గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించను న్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు.అదే విధంగా ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అందుబాటులో ఉంచనున్నట్లు స్పష్టం చేశారు. మొదటి దశలో నిర్వహించే ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీటి సౌకర్యం, మురుగు నీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంట గది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు లాంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరిస్తారని వివరించారు. అనంతరం శిక్షణ నిర్వాహకులు, మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం గణాంక అధికారులు ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాల పై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఆర్డీవోలు, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణుల పై ధనసరి రాజు దాడి హేయమైన చర్య





- ఏకపక్షంగా విధులు నిర్వహిస్తున్న 'ఇల్లందు నియోజకవర్గ పోలీస్ వ్యవస్థ'.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 15

పోలీసుల వ్యవహార శైలి, చట్టాలు సెక్షన్లు అన్నీ కూడా అధికార కాంగ్రెస్ పార్టీ వారికి ఒకలాగా, ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి పార్టీ వారికి మరో లాగా మారాయని ఇల్లందు మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ బానోతు హరిప్రియ నాయక్ ధ్వజమెత్తారు.అధికార కాంగ్రెస్ పార్టీ తిలక్ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ధనసరి స్రవంతి భర్త దనసరి రాజు భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులపై దాడి చేయడాన్ని పూర్తిగా ఖండించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు & బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ధనసరి స్రవంతి భర్త రాజు దాడిలో గాయపడ్డ భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులను పరామర్శించడం జరిగింది. రోడ్డు వేసే క్రమంలో నాణ్యత ప్రమాణాలను పాటించకుండా ఇష్టం వచ్చిన తీరులో వ్యవహరించడాన్ని ప్రశ్నించినందుకు గాను తిలక్ నగర్ గ్రామపంచాయతీ నందు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ స్రవంతి గారి భర్త ధనసరి రాజు భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు సారంగపాణి పైవిచక్షణారహితంగా దాడి చేస్తుంటే అడ్డుకున్న వార్డ్ మెంబర్ రాజేశ్వరి భర్త స్టాలిన్ బాపూరావు ముస్తఫా లపై దాడి చేయడానికి తీవ్రంగా ఆగ్రహిస్తూ, దెబ్బలతో గాయాలతో కనిపిస్తూ పోలీస్ స్టేషన్ కి వెళితే గాయపడ్డ వారి మీదనే అధికార పార్టీ వారి ఒత్తిడితో పోలీసు అధికారులు ఏకపక్షంగా వ్యవహరించి గాయపడ్డ వారిపైనే కేసులు పెట్టడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండున్నర ఏండ్ల కాంగ్రెస్ పరిపాలనలో ఎక్కడికి ఎక్కడ పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ చట్టాలను తుంగలో తొక్కుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని పోలీస్ వారిని హెచ్చరించారు. అధికార పార్టీ వారి దిష్టి బొమ్మనే దహనం చేస్తేనే కేసులు పెట్టే అధికారులు గాయాలతో స్టేషన్కు వచ్చిన మనిషిపై కనీసం మానవత్వాన్ని కూడా ప్రదర్శించకుండా దెబ్బలు తిన్న వారిపైనే కేసులు పెట్టడం విడ్డూరంగా ఉంది అని అన్నారు. రాజ్యాంగం ఒక్కటే చట్టం ఒక్కటే తెలంగాణ పోలీస్ సిస్టం కూడా ఒక్కటే కానీ ఇల్లందు నియోజకవర్గంలో మాత్రం పోలీసు వ్యవస్థ పూర్తిగా అధికార పార్టీ వారికే పని చేస్తుందని ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్ కూడా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు గా మారాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# టి.ఎన్.ఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 15

55వ డివిజన్లో 79 మంది పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోపా కిట్స్ పంపిణీ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 55 వ, డివిజన్ కూలీ లైన్లో 79 మంది పేద ముస్లిం మైనార్టీ కుటుంబాలకు 14 రకాల తో కూడిన రంజాన్ తోఫా కిట్స్ ను టి.ఎన్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి.ఎన్.ఆర్.ట్రస్ట్ ఆర్గనైజర్స్ సీనియర్ సభ్యులు నారాటి ప్రసాద్, 55వ డివిజన్ కార్పొరేటర్ సింగర్ హరిహరన్, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ మెంబర్ మాజీ కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి, ట్రస్ట్ ఆర్గనైజర్స్ తాండ్ర నాగబాబు, రాము, పుల్లారావు,బుచ్చిబాబు ముస్లిం మైనార్టీ నాయకులు, డివిజన్ పెద్దలు, మహిళ సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు నాయకులు మాట్లాడుతూ టిఎన్ఆర్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని, కేవలం ముస్లింలకే కాకుండా హిందువులు క్రిస్టియన్స్ అన్ని రకాల పండుగలకు తన వంతుగా సహాయ సహకారం అందిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు కొత్తగూడెం నియోజకవర్గంలో అన్ని వర్గాల పేదలకు అండగా నిలబడుతూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న టిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత తాండ్ర వెంకటేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఎమ్మెల్యే పాయం

**– సీసీ, బీటీ రోడ్ల శంకుస్థాపన  కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.**

**తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 15.**



కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పినపాక మండలంలో పర్యటనలో భాగంగా గ్రామ పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా ప్రారంభించారు. ఉదయం 9 గంటలకు పలు సీసీ, బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి కీలకమైన రహదారుల పనులను ప్రజాప్రతి నిధులు, అధికారులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జానంపేట నుంచి భూపతిరావుపేట వరకు రహదారి, జానంపేట నుంచి అమరారం వరకు రోడ్, వెంకటేశ్వరపురం నుంచి మల్లారం వరకు రహదారి, మల్లారం నుంచి చినరాజుపేట వరకు రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ప్రజలకు సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, గ్రామస్తుల కు ఈ రహదారులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం జానంపేట ప్రభుత్వ హైస్కూల్‌లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్హులైన పలువురు యువతులకు కల్యాణ లక్ష్మి ఆర్థిక సహాయ చెక్కులను అందజేశారు. ఈ పథకం ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు పెళ్లి ఖర్చులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపశమనం కలిగిస్తోందని లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, జానంపేట సర్పంచ్ పూనం ఉమామహేశ్వరి, ఉప సర్పంచ్ రాజేష్, జానంపేట సెక్రటరీ కాజా హుస్సేన్, వివిధ గ్రామ పంచాయతీల సెక్రటరీలు, సర్పంచులు, జానంపేట కాంగ్రెస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, హరీష్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు, లబ్ధిదారులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కాన్షీరామ్ 92వ జయంతి





**– కాన్షిరాయ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మున్సిపల్ చైర్మన్ సుధా బాలు**

**మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 15:(తెలంగాణ పత్రిక):–**

మిర్యాలగూడ పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ బీఎస్పీ వ్యవస్థాపకుడు, దళిత మరియు వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడిన నాయకుడు కాన్షీరామ్ 92వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ మిర్యాలగూడ పట్టణంలోని వై జంక్షన్ నందు పలు సంఘాల నాయకులతో కలిసి వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాన్షీరామ్ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల నుండి స్ఫూర్తి పొంది, సమాజంలో మార్పు కోసం ఉద్యమించారు. వారు బహుజనుల (దళిత, వెనుకబడిన, మైనారిటీ వర్గాలు) సంక్షేమం కోసం 1984లో బీఎస్పీ ని స్థాపించి ఓటు మనది –సీటు మీది అనే నినాదంతో రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. సామాజిక న్యాయం కాకూడదు, సామాజిక పరివర్తన కావాలి అని ఆయన నమ్మారు, అంటే పాలకులను మార్చడం ద్వారానే సమాజం మారుతుందని బోధించారు అని అన్నారు. మనం ఓట్లు వేయడమే కాదు, ఓట్లు వేయించుకునే స్థాయికి ఎదగాలి అని చెబుతూ, అణగారిన వర్గాలను ఏకం చేసి, ఉత్తరప్రదేశ్‌లో బహుజన ప్రభుత్వాన్ని తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. జీవితాంతం వివాహం చేసుకోకుండా, స్వార్థం లేకుండా బహుజనుల ఆత్మగౌరవం కోసం బతికిన మహనీయుడు ఆయన. కాన్షీరామ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ, సమానత్వం, గౌరవం కోసం పోరాడటమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళు లు అని అన్నారు. వారి ఆశయ సాధనలోనే తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని సామాజిక వర్గాలు సమానమే అనే సంకల్పంతో పేద ధనిక అనే బేధం లేకుండా అందరూ ఒకే రకం బియ్యం తినాలి అనే ఉద్దేశంతో దేశంలో ఎన్నడూ లేని విధంగా సన్నబియ్యం పథకం అమలు చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ నూకల వేణుగోపాల్ రెడ్డి, బహుజన సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జనాభా గణనను సమర్థవంతంగా నిర్వహించాలి

**– అదనపు కలెక్టర్ విక్టర్**

**కామారెడ్డి, మార్చి 15, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**




2026 సెన్సస్ 2027 కు సంబంధించిన దశ1 గృహ జాబితా, గృహ గణన కార్యక్రమం నిర్వహణకు సంబంధించి కామారెడ్డి జిల్లా స్థాయి/సబ్ డివిజన్ స్థాయి/ఛార్జ్ స్థాయి అధికారులకు ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్  వి.విక్టర్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గృహ జాబితా,  గృహ గణన కార్యక్రమం 2026 మే 11 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్యూమరేటర్లు ,  సూపర్‌వైజర్ల కు శిక్షణ సందర్భంగా జిల్లా/ఉపజిల్లా అధికారులు, ఛార్జ్ అధికారులు, ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు , ఫీల్డ్ ట్రైనర్లు వంటి జనాభా గణన 2027 విధులకు కేటాయించిన అధికారులకు ముందస్తుగా శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని జిల్లా, సబ్–డివిజనల్ అధికారులు, ఛార్జ్ అధికారులకు లెవల్ 1 శిక్షణా కార్యక్రమం 15.03.2026 నుండి 17.03.2026 వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ శిక్షణ కార్యక్రమం IDOCలోని సమావేశ మందిరంలో 3 రోజుల పాటు 15 నుండి 17 వరకు ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అదనపు జిల్లా సెన్సస్ అధికారి, సబ్–డివిజనల్ జిల్లా సెన్సస్ అధికారులు, ఛార్జ్ సెన్సస్ అధికారులు, అదనపు ఛార్జ్ సెన్సస్ అధికారులుగా నియమించబడిన అధికారులు ఈ శిక్షణలో దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనాభా  లెక్కల గణన ప్రక్రియ ను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రణాళికలను ఖచ్చితమైన జనగణన గణాంకాలు పునాదిగా ఉంటాయని తెలిపారు. జనాభా గణనను సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 33 అంశాల పై సమగ్ర సమాచారం సేకరించబడుతుందనిమొదటి దశలో గృహాలు, భవనాలు, కుటుంబ వివరాలు,రెండో దశలో వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తారని తెలిపారు. అధికారులు, ఎన్యూమరేటర్లు సమన్వయంతో పనిచేసి నిర్ణీత కాలపరిమితిలో జనాభా గణనను పూర్తి చేయాలని ఆయన సూచించారు. శిక్షణలో అదనపు కలెక్టర్ మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, సీఈఓ చందర్, ఆర్డీవో వీణ, సిపిఓ రఘునందన్,జిల్లాలోని సంబంధిత అధికారులు,తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ఇతర సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ, గురించి మాట్లాడే స్థాయి హరీష్ రావుకు లేదు

**– రాహుల్ గాంధీ, టీం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్వాల ధర్మయ్యc**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 15, తెలంగాణ పత్రిక**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామం అలువాల ధర్మయ్య, మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, గురించి మాట్లాడే స్థాయి మాజీ మంత్రి హరీష్ రావు,కు లేదని కాంగ్రెస్ నాయకుడు, రాహుల్ గాంధీ, టీం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్వాల ధర్మయ్య, విమర్శించారు. దేశానికి భావి ప్రధానిగా భావిస్తున్న రాహుల్ గాంధీ, నిత్యం ప్రజల,మధ్య ఉండి వారి సమస్యల పై పార్లమెంటులో పోరాడుతున్న, నాయకుడని ఆయన పేర్కొన్నారు.ఇలాంటి నాయకుడి, పై అనవసర వ్యాఖ్యలు,చేయడం సరికాదని, మరోసారి రాహుల్ గాంధీ, గురించి మాట్లాడేటప్పుడు,జాగ్రత్తగా ఉండాలని హరీష్ రావు,ను ఘాటుగా, హెచ్చరించారు. తెలంగాణలో బీఆర్ఎస్, పార్టీ అనేక మోసాలు, చేసిందని ఆరోపించారు. ప్రజల సమస్యల నుంచి దృష్టి, మళ్లించేందుకే కాంగ్రెస్, నాయకులపై విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలకు నిజాలు తెలిసే సమయం వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ, ప్రజల పక్షాన నిలబడి పోరాటం, కొనసాగిస్తుందని అల్వాల ధర్మయ్య, స్పష్టం చేశారు.

## దిగుళ్ల సతీష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సగర బంధువులు..



**వీణవంక ప్రతినిధి, మార్చ్ 15( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండలం కొత్తపల్లి గ్రామములో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దిగుళ్ల సతీష్  కుటుంబాన్ని పరామర్శించిన శ్రీరాములపేట గ్రామ సగర బంధువులు సతీష్ కుటుంబానికి ధైర్యం చెప్తూ రూ 5,116 ల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రములో శ్రీరాములపేట గ్రామ సగర సంఘం అధ్యక్షులు దేవునూరి రాజేందర్ సగర,ప్రధాన కార్యదర్శి కురిమిండ్ల మల్లయ్య సగర, కురిమిండ్ల సుకేష్ సగర,దేవునూరి కుమారస్వామి సగర (టీచర్), కురిమిండ్ల తిరుపతయ్య సగర,కురిమిండ్ల సారయ్య సగర (టీచర్),కురిమిండ్ల సాంబయ్య సగర, కొత్తపల్లె గ్రామ సగర సంఘం అధ్యక్షులు గుంటి రాజయ్య సగర తదితరులు  పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణలో మార్పులు

**– కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి, మార్చి 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

జనాభా గణన 2027 సందర్భంగా  అధికారులకు శిక్షణ కార్యక్రమాల నిర్వహణ సందర్భంగా సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ విధానంలో మార్పులు చేసినట్లు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. రేపటి సోమవారం ప్రజావాణి కి సంబంధించిన దరఖాస్తులను కలెక్టరేట్‌లోని 25 నెంబర్ గదిలో స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## జిపి లలో పనిచేసే మల్టీ పర్పస్ వర్కర్లకు సన్మానం



**కామారెడ్డి, మార్చి 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 కార్యాచరణ ప్రణాళికలో కామారెడ్డి జిల్లాలోని 532 గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న 1770 మంది మల్టీ పర్పస్ వర్కర్లకు వారి సేవలకు గాను ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు సన్మాన కార్యక్రమాలు ఆదివారం  నిర్వహించారు. అలాగే మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెడికల్ చెకప్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు పర్యవేక్షించారు. డివిజన్ స్థాయిలో డివిజనల్ పంచాయతీ అధికారులు, జిల్లాస్థాయిలో జిల్లా పంచాయతీ అధికారి కార్యక్రమాలను పర్యవేక్షించారు. కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రామారెడ్డి రామారెడ్డి మండలంలోని అన్నారం రెడ్డిపేట గ్రామ పంచాయతీలను సందర్శించి మల్టీ పర్పస్ వర్కర్ల సన్మాన కార్యక్రమం , మెడికల్ చెకప్ కార్యక్రమాన్ని పరిశీలించారు.

## పేదింటి పెళ్లికూతురికి పుస్తె మట్టల అందజేత

**– టిపిసిసి స్టేట్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**

**కామారెడ్డి ,మార్చ్ 15, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని చిన్న మల్లా రెడ్డి గ్రామానికి రావణ బోయిన మమత కూతురి మాధవి( దీప్తి) తండ్రి లేనందున ఇంట్లో పరిస్థితి బాలినందున పెళ్లికూతురి తల్లి మరియు,కుటుంబ సభ్యులు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని కోరగా వెంటనే స్పందించి పెళ్లికి సంబంధించిన పుస్తె మట్టలు స్వయంగా పెళ్లి కార్యక్రమంలో వచ్చి లింగంపేట్ మండల కేంద్రంలోని డీపీల్ గార్డెన్‌లో పెళ్లి కార్యక్రమంలో అందజేశారు ఈ కార్యక్రమంలో, లింగంపేట్ సర్పంచ్ కౌడా రవిమాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, జూలూరి సుధాకర్,పిడుగు సాయి బాబా, బండారి శ్రీకాంత్, నర్సల్లా మహేష్,రాశేఖర్, సునీల్, నిరంజన్,పండు శ్రీకాంత్‌లో పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యేను కలిసిన ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ కార్యవర్గం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 15, తెలంగాణ పత్రిక

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన చొప్పదండి నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ కార్యవర్గ సభ్యులు, యూనియన్ సభ్యులతో కలిసి ఈరోజు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. అనంతరం నూతనంగా ఏర్పడిన ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందనలు తెలియజేశారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియా ప్రతినిధులు సమాజానికి కీలకమైన సేవ అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. యూనియన్ కార్యవర్గం ఐక్యంగా పనిచేస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ అధ్యక్షులు బొక్కెన కృష్ణ కుమార్, గౌరవ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి అల్లావుద్దీన్, ఉపాధ్యక్షులు, కోశాధికారి, కార్యవర్గసభ్యులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## హిమ్మత్ నగర్‌లో తల్లి జ్ఞాపకార్థం బోరు వేయించిన తనయుడు..

– పోచమ్మ దేవాలయంలో 45 వేల తో బోరు వేయించిన రాచర్ల ప్రవీణ్..



వీణవంక ప్రతినిధి, మార్చి 15 ( తెలంగాణ పత్రిక )

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలోని గ్రామ 2వ వార్డు సభ్యులు కర్నకంటి నవ్య-భాస్కర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ గెల్లు రమేష్‌ల సూచన మేరకు ఆదివారం గ్రామ పోచమ్మ దేవాలయం దగ్గర దాతగా రాచర్ల రాయమల్లు సతీమణీ జ్ఞాపకార్థం వారి కూమారుడు రాచర్ల ప్రవీణ్ సహకారం తోరూ 45,000 లతో బోరింగ్ వేయించడం జరిగింది. ఆదివారం గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు స్వప్న-రమేష్, దాసరి రమేష్, బోంతల రవీందర్,మ్యాక వెంకన్న,గుంపుల రమ, రవుసాల వినోద, మాజీ ఎంపిటిసి నల్ల మమత తిరుపతి రెడ్డి, నాయకులు నల్ల కోండాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సదాశివ రెడ్డి, రఘువరన్,లడె సంపత్ రావు, దాసరి వీరన్న,లడె రజిత,మ్యాక సంపత్,లకోట వెంకన్న,మ్యాక రాజయ్య, సిబ్బంది సమ్మయ్య,రాజయ్య, మహేష్ గ్రామ ప్రజలు యువకులు అందరితో దానిని ప్రారంభించారు. అనంతరం దాతలను గ్రామస్తులు ఘనంగా అభినందించారు.

## జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



కామారెడ్డి ,మార్చ్ 15, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంపెద్ద కొడప్గల్ మండలంలోని పోచారం తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ కోల సీతా బాయి, వార్డ్ మెంబర్స్, పలువురు గ్రామస్థులు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో ఆదివారంకాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. పోచారం తండా అభివృద్ధి కోసం రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థలు వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం పై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. అలాగే గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, తండాను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల జీవన భృతి పై అసెంబ్లీలో చర్చించాలి తగిన బడ్జెట్ కేటాయించాలి

– తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్ధిరాములు డిమాండ్



కామారెడ్డి ,మార్చ్ 15, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికులు, ప్యాకర్లు, బట్టి, చటన్,నెలసరి ఉద్యోగులకు, టేకేదార్లకు కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికలలో ఎలాంటి షరతు లేకుండా 4016/-రూ ల జీవన భృతి ఇస్తామని, 2014 సం, ఫిబ్రవరి, 28, కటాఫ్ తేదీని తోలగిస్తామని, బీడీ కార్మికుల ఓట్లు వేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు దాటిన నేటికీ బీడీ కార్మికులకు ఇచ్చిన హామీ నేటికీ అమలు చేయలేదు, ఇట్టిక్తె నెలకు రూ. 4016, జీవన భృతి అమలు చేయడానికి రాష్ట్ర బడ్జెట్‌లో తగిన బడ్జెట్ కేటాయింపులు చేయాలనే విజ్ఞప్తి. తెలంగాణ రాష్ట్రంలోని బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని రంగాల కార్మికులకు(బీడీ కార్మికులు, బీడీ టేకేదారులు ప్యాకర్లు, బట్టిచటన్ టేబుల్ పని చేసే కార్మికులు) తదితర కార్మికులు ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నారు. బీడీ పరిశ్రమలో పనులు గణనీయంగా తగ్గిపోవడం, కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న పలు ఆంక్షల(పుర్రె గుర్తు గొంతు క్యాన్సర్ క్యాప్టో చట్టం కారణంగా కార్మికులకు నెలలో తగినంత పని దొరకడం లేదు. చాలామంది కార్మికులకు నెలలో 10 రోజులు కూడా పని దొరకని పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల వారి కుటుంబాలు జీవనోపాధి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతూ, అర్థాకలితో జీవించే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీడీ కార్మికులకు నెలకు రూ. 4016, జీవన భృతి అందిస్తామని ఇచ్చిన హామీ కార్మికుల్లో ఎంతో ఆశను కలిగించింది. ఆ హామీ ప్రకారం ఈ అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించి, పిఎఫ్నంబరు ఉన్న ప్రతి బీడీ కార్మికులు బీడీ టేకె దారులకు, ప్యాకర్, బట్టిచటన్ టేబుల్ పని చేసే కార్మికులకు తదితర కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా నెలకు రూ. 4016 జీవన భృతి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాము. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వం విధించిన 2014 కటాఫ్ తేదీని రద్దు చేసి, అర్హులైన ప్రతి బీడీ పరిశ్రమలో వివిధ రంగాలలో పనిచేయుచున్న కార్మికులకు ఎటువంటి షరతులు లేకుండా ఈ పథకం వర్తించేలా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కుటుంబాలు ఈ జీవన భృతి పై ఆశలు పెట్టుకొని ఉన్నాయి. ప్రభుత్వం ఈ హామీని అమలు చేస్తే కార్మిక కుటుంబాలకు పెద్ద ఊరట నిచ్చినట్టవుతుంది. కాబట్టి బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న వివిధ రంగాల కార్మికుల కష్టాలు, వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఈ అసెంబ్లీ సమావేశాల్లో తగిన బడ్జెట్ కేటాయించి నెలకు రూ. 4016 జీవన భృతి అమలు చేయాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాశీ అని సిద్ధ రాములు పేర్కొన్నారు.



## గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం డబ్బులుంటాయి కానీ విద్యార్థుల ఫీజు బకాయిలకు డబ్బులు ఉండవా

– ఇందిరా పార్క్ వద్ద జరిగిన ఫీజు దీక్ష కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల



మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 15:(తెలంగాణ పత్రిక):-

పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలన్నింటినీ విడుదల చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్ యాదవ్ అధ్యక్షతన ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన ఫీజు దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరైనట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ పేర్కొన్నారు. విద్యార్థుల ఉద్దేశించి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు కాంట్రాక్టర్లకు ఉన్న బకాయిలు చెల్లిస్తూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థులకు మాత్రం ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వడంలో జాప్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరుతో గాంధీ విగ్రహం కడతానికి డబ్బులు ఉంటాయి గాని 22 లక్షల మంది పేద విద్యార్థుల ఉపకార వేతనాలు చెల్లిస్తానికి మాత్రం డబ్బులు ఉండవా అని లింగం గౌడ్ ప్రశ్నించారు. ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వని ఎడల రాష్ట్ర అసెంబ్లీని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడికొండ విక్రం, కనకాల శ్యాము, కురుమ బొల్లేపల్లి స్వామి గౌడ్, కొప్పుల చందు, బండి రాజు, నాగరాజు గౌడ్, సురేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో మట్టి స్నానానికి ఉత్సాహంగా ముందుకు వస్తున్న ఔత్సాహికులు



కామారెడ్డి,మార్చ్ 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్, భారత్ స్వాభిమాన్ సంయుక్త ఆధ్వర్యంలో కామారెడ్డి పెద్ద చెరువు వద్ద భారీ స్థాయిలో మట్టి స్నానాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వినూత్న కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి సుమారు 130మంది యోగా సాధకులు, ప్రకృతి ప్రేమికులు పాల్గొన్నారు. ప్రకృతి వైద్యంలో అత్యంత కీలకమైన మట్టి స్నానం ప్రాముఖ్యతను చాటి చెప్పేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యోగా రాంరెడ్డి తెలిపారు. ఆధునిక జీవనశైలిలో మానవుడు ప్రకృతికి దూరమవుతున్నాడని, తిరిగి ప్రకృతి ఒడిలోకి చేరినప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని పేర్కొన్నారు. మట్టి స్నానం అనేది కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదని, ఇది ఒక అద్భుతమైన చికిత్స అని తెలిపారు. మట్టిలో ఉండే సహజసిద్ధమైన ఖనిజాలు చర్మ వ్యాధులను నివారించి, చర్మాన్ని శుభ్రపరుస్తాయన్నారు. ఎండాకాలంలో పెరిగే శరీర వేడిని తగ్గించి, శరీరాన్ని శీతలీకరించడానికి మట్టిస్నానం ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు.

## గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంలో పారిశుద్ధ కార్మికుల పాత్ర అత్యంత కీలకం





– జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఏటూరునాగారం, ఐటిడిఎ (ములుగు) మార్చి 15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంలో పారిశుద్ధ కార్మికుల పాత్ర అత్యంత కీలకంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మల్లంపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ వారిని శాలువాలతో సత్కరిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలు మరియు పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు.సమాజ ఆరోగ్యాన్ని కాపాడేందుకు కష్టపడుతున్న నిజమైన సేవకులని కొనియాడారు .ప్రజల ఆరోగ్యం,పరిశుభ్రత కోసం వారు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో పారిశుధ్య కార్మికుల సేవలు మరింత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. సమాజం వారి సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో వివిధ దశలలో నిర్మాణాలు జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లను, అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ స్లాబ్ లెవెల్ పూర్తిచేసుకుని చివరి దశ పనులు ప్లాస్టిక్, విద్యుత్ కనెక్షన్, పెయింటింగ్, ఫ్లోరింగ్ , ప్లంబింగ్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బిల్లులు వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని ఉగాది పండుగ వరకు గృహప్రవేశానికి సిద్ధం కావాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని, పిల్లల ఎత్తు బరువు నిరంతరం పర్యవేక్షించాలని , పిల్లలకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు అందించే పాల ప్యాకెట్లను దిగుమతి చేసుకునే సమయంలో వాటి పై ఉండే ముద్రణ తేదీలను తప్పనిసరిగా గమనించాలని గడువు దాటిన వస్తువులను ఎట్టి పరిస్థితులలో దిగుమతి చేసుకోకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో హన్మంతరావు,సిడిపిఓ శిరీష,గ్రామ సర్పంచ్ శ్యామ్ రావు,కార్యదర్శి పోలురాజు, స్థానిక ప్రజా ప్రతినిధులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనాభా గణన సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి





**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం, ఐటిడిఏ మార్చి 15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

దేశ అభివృద్ధిలో, ప్రత్యేక ప్రణాళికలు రచించడంలో, ప్రభుత్వ పథకాలను రూపొందించడంలో జనాభా లెక్కలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని, 2027 జనాభా లెక్కలు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ఆదివారం ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో '2027 జనాభా' లెక్కలలో భాగంగా 2026 మే 11వ తేదీ నుండి 2026 జూన్ 9వ తేదీ వరకు జరిగే 'పేజ్ 1 హౌస్ లిస్టింగ్ & హౌసింగ్ సెన్సెస్ ' నిర్వహణ పై జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో జనాభా లెక్కలు అత్యంత కీలకపాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. ఖచ్చితమైన గణాంకాలు ప్రభుత్వ పథకాలు,అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడానికి తోడ్పడతాయన్నారు. జనాభా గణన ప్రాథమిక వనరు అని, హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సెస్ ప్రక్రియలో ఇంటి నిర్మాణం, నివాస పరిస్థితులు, కుటుంబ వివరాలు, మౌలిక సదుపాయాలు వంటి అంశాలను సమగ్రంగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో నిర్వహించబడే ఇళ్ల జాబితా మరియు గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని ఈ శిక్షణలో వివరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, నగరంలోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మొట్టమొదటిసారిగా జనాభా లెక్కల సేకరణ డిజిటల్ పద్ధతిలో జరిగే అవకాశం ఉన్నందున, శిక్షణలో అందిస్తున్న మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని, గ్రామాలలో సమాచార సేకరణను పారదర్శకంగా నిర్వహించాలని ఈ ప్రక్రియను సి ఎం ఎం ఎస్ పోర్టల్ పర్యవేక్షిస్తుందని సూచించారు. 2027 జనాభా లెక్కల సేకరణలో భాగంగా ఫేజ్-1లో జరిగే హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో ఎటువంటి తప్పులకు తావివ్వకూడదని, ఇళ్ల లెక్కింపు మ్యాపింగ్ చేస్తూ ప్రతి ఇంటికి నెంబర్ కేటాయించాలని, ఇళ్ల గుర్తింపులో స్పష్టత ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి సరైన సమాచారం నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి ఖచ్చితమైన గణాంకాలు అందుతాయని, వాటి ఆధారంగా అభివృద్ధి పథకాలు రూపొందించబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. సమాచార సేకరణలో భాగంగా హెచ్ ఎల్ వో మొబైల్ అప్లికేషన్ పై అధికారులకు సూపర్వైజర్లకు ఎన్యుమరేటర్ల కు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నెట్వర్క్ లేని ప్రాంతాలలో ప్రత్యేక టెక్నికల్ బృందాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖల అధికారుల బాధ్యతలను వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ జిల్లా ఎన్నికల అధికారి, ఆర్డీవో వెంకటేష్, హైదరాబాద్ జన గణన శాఖ గణన అధికారులు హోబాలాల్, సరళ, డిఇఓ సిద్ధార్థ్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, అన్ని మండలాల తహసిల్దార్ లు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా రాక...రైతు ఇంట నిరాశ..ఇంకా ఎన్నాళ్లు..ఈ ఎదురుచూపులు...

**- ఫసల్ మారుతున్న పత్తకులేని రైతు భరోసా నిధులు.. ఆశతో రైతుల ఎదురుచూపులు...**

వీణవంక ప్రతినిధి,మార్చి 15 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణలో పేరుకుతగ్గట్టు రైతు భరోసా రైతులకు భరోసా ఇవ్వాల్సింది పోయి రైతులకు నిరాశ మిగిల్చిసే పథకంగా రైతుభరోసా తయారైందని బొంతుపల్లి సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్ లు అన్నారు. బావు సంపత్, చదువు జితేందర్ రెడ్డిలు ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతులు పెట్టుబడికి ప్రవేట్ వారివద్ద బాకీలు తేవద్దనే ఉదేశ్యంతో గత ప్రభుత్వం 2018లో రైతు బంధు పథకం ప్రారంబించి, రైతులకు సకాలంలో గత ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించేదని అన్నారు. 2023లో ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2025 జనవరిలో రైతు భరోసాగా పేరు మార్చిన తరువాత ఒక సారి మాత్రమే రైతుభరోసా జమ చేసారని అన్నారు. 2025--26 బడ్జెట్ లో రెండు పంటలకు నిధులు కేటాయించి, ఈరోజు వరకు రెండో పంటకు రైతు భరోసా విడుదల చేయక పోవడం రైతులపట్ల ప్రభుత్వనిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని చదువు జితేందర్ రెడ్డి అన్నారు.మున్సిపల్ ఎన్నికల ముందు ఫిబ్రవరి 17 ఎన్నికల కోడ్ ముగియగానే రైతులకు రైతు భరోసా విడుదల చేస్తామని ప్రకటించినా అమలు కాలేదని బావు సంపత్ అన్నారు. ఆర్థిక సంవత్సరం ముగిసిపోతే నిధులు రద్దు అయ్యే అవకాశం ఉందని ఉప సర్పంచ్ నర్సింహా రెడ్డి అన్నారు. వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలనీ ముక్త కంఠంతో అందరు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ ఉప సర్పంచ్లు నరహరి మల్లారెడ్డి, బావు రాయమల్లు, రైతులు గోపాల్ రెడ్డి, వీరస్వామి, చదువు రాజిరెడ్డి, పొన్నాల ముత్తయ్య, గోపాల్ చారి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశాలతో నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)15/03/26

ఐజ మున్సిపాలిటీలో ఏఐసీసీ సెక్రటరీ ఛత్తీస్గఢ్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు తుప్పత్రాల 6 వార్డులో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు వడ్డే సత్యమ్మ ఆంజనేయులు నూతన ఇందిరమ్మ గృహాన్ని తుప్పత్రాల 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పార్వతమ్మ లింగన్న చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ కట్ చేయించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు 19వ వార్డు కౌన్సిలర్ మాస్టర్ షేక్షావలి ఆచారి మరియు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు 16వ వార్డు కౌన్సిలర్ మద్దిలేటి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాధాకృష్ణ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాన్ వీరన్న తుప్పత్రాల పాండురంగ, మాల మల్లికార్జున్, 8వార్డు ఇంచార్జ్ రఘు గౌడ్, ఉండేకారి సురేష్, షాలు, రఘు,సిద్ధప్ప, వడ్డే హనుమంతు, కొండ, యూత్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ సూర్యచంద్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐజ మున్సిపాలిటీలో నిర్వహించిన తైక్వాండో బెల్ట్ ఎగ్జామినేషన్





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)15/03/26

ముఖ్య అతిథిగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర తైక్వాండో జనరల్ సెక్రెటరీ మాస్టర్ కే శ్రీహరి మరియు జోగులాంబ గద్వాల జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ మాస్టర్ షేక్షావలి చారి ఆధ్వర్యంలో ఈ బెల్ట్ ఎగ్జామినేషన్ నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ తైక్వాండో విద్యార్థి విద్యార్థినిలకు బెల్ట్ టెస్ట్ తీసుకోవడం వల్ల పై స్థాయికి పోవడం వాళ్లు విద్యలో నైపుణ్యాన్ని బట్టి బెల్టు ప్రమోషన్స్ ఉంటాయి కాబట్టి విద్యార్థి విద్యార్థులు మంచి క్రమశిక్షణతో తైక్వాండో మీద శ్రద్ధతో ఉన్నవాళ్లకి భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటలో జాబ్స్ గాని సెల్ఫ్ డిఫెన్స్ మాస్టర్ గాని ఉండే అవకాశం ఉందని ఆయన చెప్పారు. సుధీర్ మాస్టర్ మరియు నవదీప్ సాగర్ విద్యార్థి విద్యార్థినులకు బెల్ట్ ఎగ్జామ్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్ శ్రీనివాసులు శెట్టి గారు రామాంజనేయులు రవి, మాస్టర్ సుధీర్ ,మాస్టర్ నవదీప్ సాగర్, బ్రైట్ స్టార్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# టీజేయు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుల చేతుల మీదుగా ప్రతి ఉదయం క్యాలెండర్ ఆవిష్కరణ




కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చి 15)

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో టీజేయు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో టీజేయు గౌరవ అధ్యక్షులు డా "మౌటం కుమారస్వామి చేతుల మీదుగా ప్రతి ఉదయం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు డా "మౌటం కుమారస్వామి మాట్లాడుతూ జర్నలిస్ట్ పాత్ర సమాజంలో చాలా విలువైందని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి చేరవేయడంలో ముఖ్యపాత్ర వహిస్తాడని అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తాడని సమాజంలో ఎలాంటి జీతభత్యాన్ని ఆశించకుండా ప్రజలకు , ప్రభుత్వానికి, సేవ చేసేవాడే జర్నలిస్ట్ అని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో టిజేయు అధ్యక్షులు పెర్క రామకాంత్, ఉపాధ్యక్షుడు పుల్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి పెండెం రాజేంద్రప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల నాగరాజు, గౌరవ సలహాదారుడు కోలే దామోదర్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి జూపాక విక్రం, జిల్లా ఈసీ నెంబర్ ఎర్రం రమేష్, సంయుక్త కార్యదర్శి పుల్ల సందీప్, సభ్యులు ఎర్రం రంజిత్, డాకూరి రాజశేఖర్ ,కుమ్మరి ప్రకాష్ ,ఎలిమి రాజు ,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కంచర్ల రవి గౌడ్ ఆగ్రహం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 15, తెలంగాణ పత్రిక

ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆ హామీలన్నింటినీ గాలికి వదిలేశారని కంచర్ల రవి గౌడ్ మండిపడ్డారు. ఆదివారం సిరిసిల్ల తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండు సంవత్సరాలుగా ఆర్టీసీ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆర్టీసీ కార్మికులను ఈ ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని అన్నారు.ఆనాటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టీసీని అభివృద్ధి చేసి కార్మికులకు అండగా నిలిచిన మహానాయకుడు అని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీని పూర్తిగా ప్రైవేటీకరణ చేసి కార్మికులను రోడ్డున పడేయాలనే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.అధికారంలో లేనప్పుడు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడటం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటైందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేదంటే ఆర్టీసీ కార్మికులతో కలిసి పెద్ద స్థాయిలో ఉద్యమం చేపడతామని కంచర్ల రవి గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి వినయ్ వద్దూరి వేణు ఎండి అజ్జు వరుణ్ ప్రశాంత్ సాయి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవెల్లి స్వర్ణ గారికి శుభాకాంక్షలు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక )15/03/26

జెడ్పీ మాజీ చైర్ పర్సన్,గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య ఈ రోజు హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గా బాధ్యతలు చేపట్టిన ఎర్రవెల్లి స్వర్ణ గారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. వారితో పాటు. రాష్ట్ర కాంగ్రెస్ మహిళా నాయకురాలు, ముఖ్య నాయకురాలు, తదితరులు ఉన్నారు.

## గుండె ఆపరేషన్ నిమిత్తమై రెండు యూనిట్ల రక్తం అందజేత

- రక్తదానానికి ముందుకు వచ్చిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు

కామారెడ్డి , మార్చి 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన చంద్రం (43) కు గుండె ఆపరేషన్ నిమిత్తమై నిమ్స్ వైద్యశాల పంజాగుట్ట లో రెండు యూనిట్ల ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు రక్తం కావాలని సంప్రదించడం తో ధర్మారావు పేట గ్రామానికి చెందిన సంతోష్ రెడ్డి సహకారంతో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు రంగారావు,సామల సుభాష్ రెడ్డి లు మానవతా దృక్పథంతో స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. సకాలంలో రక్తం దొరకక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తుతం వేసవికాలం కావడంతో తల సేమియ వ్యాధి చిన్నారులు,వివిధ చికిత్స నిమిత్తమై వచ్చేవారికి రక్తం దొరకడం లేదని మానవతా దృక్పథంతో రక్తదానానికి యువత ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.రక్తదానానికి సహకరించిన సామల సంతోష్ రెడ్డి,రంగారావు,సామల సుభాష్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..





తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం మార్చ్ 15..

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి గారి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయడంలో ముందుంటుందని ఈరోజు.119 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈరోజు ఇట్టి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి హాజరై ముందుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు ముస్లిం సోదరులకు తెలియజేశారు అలాగే ఉగాది పండుగ శుభాకాంక్షలు అటు ముస్లిం సోదరులు ఇటు హిందూ సోదరులు అందరూ కలిసిమెలిసి ఉండాలని ప్రశాంతమైన వాతావరణంలో పండగలను జరుపుకోవాలన్నారు అనంతరం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహా ఎమ్మార్వో విటల్ ఆర్ ఐ నాగేశ్వరరావు మున్సిపల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ శీల శంకర్.పీసీసీ డెలికేట్ గంగ శంకర్ కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు నాగేశ్వరరావు మరియు కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి రవి మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక జిపి లో సిబ్బందికి ఘన సన్మానం..

- పంచాయతీ సిబ్బందిని సన్మానించిన 26 గ్రామాల పాలకవర్గాలు...



వీణవంక ప్రతినిధి, మార్చి 15 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా 26 గ్రామాలలో ఆదివారం గ్రామపంచాయతీ సిబ్బందిని పాలకవర్గ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అందులో భాగంగా వీణవంక, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్మికుల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో వీణవంక గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన- రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేందర్, పాలకవర్గ సభ్యులు, గ్రామ సెక్రెటరీ యశోద బ్రాహ్మణపల్లి సర్పంచ్ మండల కుమారస్వామి, జిపి సెక్రెటరీ, పాలకవర్గం, జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాది పథకాలకై దరఖాస్తుల ఆహ్వానం

- ఆన్లైన్ దరఖాస్తులు చివరి తేదీ 24.03.2026
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 15 మార్చి




స్వయం ఉపాధి పథకం దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ మాట్లాడుతూ జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లి.. మెదక్ జిల్లాలో 2025-26 వార్షిక ప్రణాళిక అమలు చేయుటకు 236.60 లక్షలలో రూపాయలతో 249 మంది లబ్దిదారులకు ఆర్థిక సహాయము చేయుటకొరకు లక్ష్యముగా నిర్ణయించడం జరిగినదని, అన్నారు.రవాణా రంగం: E.V. ద్విచక్రవాహనములు యూనిట్ విలువ 1.00 లక్ష రూపాయలకు గాను (119),యూనిట్లు, E.V. ఆటో రిక్షాలు (ఎలక్ట్రిక్) వాహనములు యూనిట్ విలువ 3.00లక్షల రూపాయలకు గాను(59) యూనిట్లు మెదక్ జిల్లాకు లక్ష్యముగా నిర్ణయించడం జరిగినదన్నారు. వ్యవసాయ రంగము పథకము క్రింద సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్ విలువ 3.00 లక్షల రూపాయలు నుండి 7.00 లక్షల రూపాయలు (12) యూనిట్లు లక్ష్యముగా నిర్ణయించడం జరిగినదనీ తెలిపారు.ట్రైనింగ్ ప్రోగ్రామ్: స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ క్రింద (59) యూనిట్లు లక్ష్యముగా నిర్ణయించడం జరిగినది. పైన పేర్కొన్న అన్ని పథకాలకు రూ.1.00 లక్షలోపు యూనిట్ విలువ వాటికీ 90% సబ్సిడి, రూ.1.00 నుండి 2.00 లక్షల లోపు యూనిట్ విలువ వాటికీ 80% సబ్సిడి.. రూ.2.00 లక్షల నుండి 4.00 లక్షల వరకు యూనిట్ విలువ వాటికీ 70% సబ్సిడీ, రూ.4.00 లక్షల పైన ఉన్న యూనిట్ విలువనకు 60% సబ్సిడీ మించకుండా అందజేయబడును. చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న అభ్యర్థులు షెడ్యూల్డు కులాల కార్యాచరణ ప్రణాళిక ద్వారా ఆర్థిక సహాయము పొందుటకు www.tgobmms.cgg.gov.in వెబ్ సైట్ లో లబ్దిదారులు తమ వివరాలు (ఆధార కార్డు, ఆదాయం, రేషన్ కార్డ్, కులదృవీకరణ పత్రము, ఫోటో, సదరము సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్ మరియు పట్టాదారు పాస్ బుక్) నమోదు చేసుకోవాలనీ, వయస్సు జూలై 1 నాటికి 21 నుండి 50 సంవత్సరాల వరకు ఉండాలి. వ్యవసాయ పథకాలకు జూలై 1 నాటికి 21-60 సంవత్సరాలు స్వయం ఉపాధి కార్యక్రమాల కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమానికి 18 నుండి 45 సంవత్సరాలు మరియు వేతన ఉపాధి కార్యక్రమాలకు 18 నుండి 35 సంవత్సరాలు. గత 5 సంవత్సరములలో ఎస్సీస్త్ర కార్పొరేషన్ నుండి లబ్ది పొందిన కుటుంబాల వారు అనర్హులు. స్వయం ఉపాది పథకాలకు గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2.00 లక్షల వరకు ఆదాయం ఉన్నవారు అర్హులు అన్నారు. దరఖాస్తులు తేది:24.03.2026 లోపు ఆన్ లైన్లో దరఖాస్తు చేసే, హార్డ్ కాపీలను పూర్తి చేసి సంబంధిత మండల పరిషత్తు అభివృద్ధి అధికారి/ మున్సిపల్ కమీషనర్ కార్యాలయాల్లో సమర్పించాలి. జిల్లా స్థాయి కమిటీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయడం జరగుతుందనీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## అమ్మ వనంలో భక్త గణం వనదుర్గమ్మను దర్శించి తరించిన భక్తజనం

- తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- మంజీరాలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు
- వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం

పాపన్నపేట, ప్రతినిధి మార్చి 08:(తెలంగాణ పత్రిక)



దేశంలోనే రెండో వన దుర్గ మాత ఆలయంగా జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గామాత క్షేత్రం ఆదివారం భక్తులతో జనసంద్రమైంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కేసి పోయాయి. ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలో పుణ్యా స్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనానికి భక్తులు బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల మధ్య బోనాలు, ఓడిబియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. వన దుర్గమ్మ.. దీవించమ్మ... అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.

# భక్తి వైభవంగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవం





- పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 15

పాల్వంచ పట్టణంలోని శ్రీనివాసగిరి కాలనీలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించిన శ్రీనివాస కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన మంత్రి వర్యులకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు ఇద్దరూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో వైభవంగా నిర్వహించబడింది. తదనంతరం నిర్వహించిన శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో మంత్రులు ఇద్దరూ భక్తులతో కలిసి కార్యక్రమాన్ని భక్తి పరవశంతో వీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు ఆశీర్వాదాలను మంత్రివర్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసగిరి గుట్ట ప్రాంతాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రకృతి వనంలో ఉన్న ఈ పవిత్ర క్షేత్రాన్ని అటవీశాఖ సహకారంతో అభివృద్ధి చేసి గొప్ప ఈకో టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తి భావాన్ని, ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జనగణనను సమర్థవంతంగా నిర్వహించాలి






**- జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 15

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న జనాభా గణన 2027 కార్యక్రమాన్ని జిల్లాలో ఎటువంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జనగణనలో భాగంగా మొదటి దశ అయిన గృహాల జాబితా గృహ వసతుల గణనపై జిల్లా ఛార్జ్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి ఆదివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 15, 16, 17 తేదీలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో అధికారులు జనగణన డేటా సేకరణ విధానం పై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లాలో జనాభా గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాలు,మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. జనగణన ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహిస్తూ డేటా సేకరణ సమయంలో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జనగణన ప్రక్రియను పారదర్శకంగా, లోపరహితంగా పూర్తి చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. శిక్షణ కార్యక్రమంలో జనగణనపై డిజిటల్ విధానంలో అవగాహన కల్పించేందుకు జనగణన విభాగం అధికారులు, ట్రైనర్లు సాఫ్ట్‌వేర్ ద్వారా వివరాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. జనగణన ద్వారా సేకరించే గణాంకాలు గ్రామ, పట్టణ, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు పునాది వంటివని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల కల్పనకు, అలాగే సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అత్యంత అవసరమని తెలిపారు. ఈసారి జనాభా లెక్కలు పూర్తిగా మొబైల్ యాప్ ద్వారా సేకరించబడతాయని తెలిపారు. పౌరులు తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం కూడా కల్పించనున్నట్లు చెప్పారు. మొదటి దశలో ఇళ్ల జాబితా సేకరణ, రెండో దశలో జనాభా వివరాల సేకరణ జరుగుతాయని వివరించారు. ప్రతి ఎన్యూమరేటర్ తనకు కేటాయించిన లాగిన్ వివరాలతో యాప్‌ను సక్రమంగా వినియోగించడం, డేటా ఎంట్రీ చేయడం, సర్వర్‌కు లింక్ చేయడం వంటి అంశాల్లో నైపుణ్యం సాధించాలని కలెక్టర్ సూచించారు. వయస్సు, విద్యార్హత, వృత్తి, సామాజిక వర్గం, మౌలిక వసతుల వివరాలు వంటి అంశాల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ఖచ్చితమైన సమాచారం మాత్రమే నమోదు చేయాలని అన్నారు. గృహ నిర్మాణం, నీటి వనరు, మరుగుదొడ్డి, విద్యుత్,వంట ఇంధనం, ఇంటర్నెట్ సౌకర్యం వంటి 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, జెడ్పిసిఈఓ నాగలక్ష్మి కొత్తగూడెం ఆర్డీవో మధు, ఉదయ భాస్కర్ గణాంక అధికారి, ఈడియం సైదేశ్వర రావు, మాస్టర్ ట్రైనర్లు,తాసిల్దార్లు ఎంపీడీవోలు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రబి సీజన్ ధాన్యం సేకరణకు సమగ్రంగా సిద్ధం కావాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 15, తెలంగాణపత్రిక

రాబోయే రబి సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు ముందస్తు సన్నాహాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రబి 202526 ధాన్యం సేకరణ, 202425 సీఎంఆర్ డెలివరీ, ప్రజా పంపిణీ వ్యవస్థ అమలు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ల నుండి బ్యాంక్ గ్యారంటీ పత్రాల సమర్పణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు. జిల్లాలో 202526 రబి సీజన్‌లో సుమారు 2 లక్షల 10 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు అయ్యే అవకాశముందని అంచనా ఉన్న నేపథ్యంలో, రైతులకు ఇబ్బందులు కలగకుండా సుమారు 240 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, అలాగే 202425 రబి సీఎంఆర్ ను 100 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఖరీఫ్ 2025-26 సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలన్నారు. గోదాముల్లో ధాన్యం నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. రైస్ మిల్లర్ల నుండి బ్యాంక్ గ్యారంటీ పత్రాలను తప్పనిసరిగా సేకరించాలని, రాబోయే ఏప్రిల్ రెండవ వారంలో రబి ధాన్యం కొనుగోలు ప్రారంభం అయ్యే అవకాశం ఉన్నందున మార్కెటింగ్ శాఖ ద్వారా అవసరమైన టార్పాలిన్లు, మాయిశ్చర్ మీటర్లు, వేయింగ్ మిషన్లు, ప్యాడీ క్లీనర్లు, డ్రయర్లు తదితర సామగ్రిని ముందుగానే సమకూర్చుకుని




సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా అవుతున్న బియ్యం ఎలాంటి దుర్వినియోగం జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డీఓ రామ్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి మనోహర్, జిల్లా కోఆపరేటివ్ అధికారి నీరజ, సంబంధిత శాఖల అధికారులు, జిల్లాలోని రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన చైర్పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్

నర్సంపేట మార్చి 15 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల గుట్టపై స్వయంగా వెలిసిన ప్రసిద్ధిగాంచిన శ్రీ కొమ్మల లక్ష్మీనరసింహస్వామి ని దర్శించుకున్న నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండం శ్రీలక్ష్మీ రామానంద్ వారితో పాటు మున్సిపల్ కౌన్సిలర్స్ పూజలో పాల్గొన్నారు, కోరిన కోరికలు తీర్చే కొమ్మల కొంగుబంగారమైన లక్ష్మీనరసింహస్వామి అని కొనియాడారు...బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నామని ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి దర్శించుకుంటే పాప దోషాలు పారిపోయి ఎంతో పుణ్యం కలుగుతుందనే నమ్మకం అని పేర్కొన్నారు.. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ కొన్ని వందల సంవత్సరాల క్రితం కొమ్మిడి వంశస్థులు ఆలయ గుట్ట సమీపంలో నివసించేవారు. ఇదే ప్రాంతంలో ఒక రైతు మొక్కజొన్న పంట సాగు చేశాడు. కొంతకాలానికి కోతకు వచ్చినప్పుడు ఎంత కోశినా చేను పూర్తికాక రైతు అలసిపోయి చెట్టు నీడలో కూర్చున్నాడు. అప్పుడు అక్కడికి వచ్చిన ఓ బాలుడు, తాను చేను కోసి పెడతానని, తనకు కొడవలి, తాగడానికి దూప బుడ్డి ఇవ్వాలని కోరాడు. రైతు కొడవలి ఇచ్చి దూప బుడ్డి కోసం వెళ్లి తిరిగి వచ్చేసరికి మొత్తం చేను కోసి ఉండటం చూసి ఆశ్చర్యపోయాడు. బాలుడిని వెతికినా కనిపించకపోవడంతో ఇంటికి వెళ్లాడు. ఆ రాత్రి రైతు కలలోకి వచ్చిన బాలుడు తానే నరసింహస్వామినని, గుట్టపై వెలసి ఉన్నానని, ఆలయం నిర్మించాలని కోరాడట అని తెలిపారు...స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారం చేసే కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు..భగవంతుని ఆశీస్సులతో & నర్సంపేట పట్టణ ప్రజలందరి




సహకారంతో పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ అన్నారు..వారి వెంట మున్సిపల్ కౌన్సిలర్స్ కొంపల్లి వీణ,పొన్నాల మనీషా,ఇస్లావత్ రామ తదితరులు ఉన్నారు..

## టీపీసీసీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణకు శుభాకాంక్షలు తెలిపిన జ్యోతి లక్ష్మణ్



జగిత్యాల ప్రతినిధి మార్చి15, (తెలంగాణ పత్రిక ):

టీపీసీసీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఎర్రబెల్లి స్వర్ణను జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్ లో ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. మహిళల సాధికారత కోసం ఆమె నాయకత్వంలో మహిళ కాంగ్రెస్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణి

**- యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి హమీద్ షేక్**



మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 15:(తెలంగాణ పత్రిక):-

పవిత్ర రంజాన్ మాసంలో పలు ముస్లిం కుటుంబాలకు నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. రంజాన్ కిట్ల పంపిణీ కోసం సహకారం అందిస్తున్న దాతలకు, మిత్ర బృందానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ఆరేండ్ల నుంచి ప్రతీ ఏడాది ముస్లిం కుటుంబాలకు చేయూత అందిస్తూ సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రతీకగా నిలుస్తున్న మిత్ర బృందం తనకు ఉన్నందుకు గర్వంగా ఉన్నదన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ మాసంలో దాన ధర్మాలు నిర్వహించాలని మిత్ర బృందాన్ని అభ్యర్థించినట్టు తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులు ఐక్యతగా మెలగాలని కోరారు. రంజాన్ పండుగను ఇంటిల్లి పాది భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని హమీద్ షేక్ సూచించారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకు శక్తివంచన లేకుండా సాయం అందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్నారైలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, అహ్మద్, నబీ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమోఘం

**-సర్పంచ్ రావుల లావణ్య-శ్రీనివాస్**



ముధోల్: 15మార్చ్(తెలంగాణ పత్రిక)

గ్రామాభివృద్ధిలో పాశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో అమోఘమని అష్ట సర్పంచ్ రావుల లావణ్య-శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని అష్ట గ్రామంలో ప్రజాప్రాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా పారిశుద్ధ్య కార్మికులను సర్పంచ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు శానిటేషన్ కిట్లను అందజేశారు. వైద్యులు రవి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేసవి కాలదృశ్య చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో సర్పంచ్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతలో పాశుద్ధ్య కార్మికులు ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పరిశుద్ధ కార్మికుల సేవలో అమూల్యమైన పేర్కొన్నారు. పరిశుద్య కార్మికుల కోసం అన్ని సౌకర్యాలను కల్పించేందుకు ముందు ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్, మాజీ సర్పంచ్ నల్ల రమేష్, నాయకులు చెరుకు రాజ్యం, రాజేశ్వర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంకలో పరుగులు పెడుతున్న పారిశుద్ధ్య పనులు..

- వాడవాడనా శుభ్రం అవుతున్న మురికి కాలువలు..
- గ్రామ సర్పంచిని ప్రశంసిస్తున్న గ్రామ ప్రజలు..

వీణవంక ప్రతినిధి, మార్చి 15 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన- రాజేంద్ర ప్రసాద్ నాయకత్వంలో గ్రామంలో వాడవాడనా పారిశుద్ధ పనులు పరుగులు పెడుతూ, వాడవాడనా కాలువలు శుభ్రం అవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో గ్రామ గ్రామాన స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ప్రత్యేక దృష్టి సారించకపోవడం వల్ల గ్రామాలలో మురికి కాలువలు, త్రాగునీరు పైపులైన్లు, రోడ్ల శుభ్రత, గ్రామ అభివృద్ధి పనులు కుంటుపడి పడి, వీధిలైట్లు సరిగా వెలుగక గ్రామాలు అంధకారంలో నిండిపోయాయి. పంచాయతీ ఎన్నికల అనంతరం గ్రామాలు సర్పంచ్ల రాకతో , నూతన ఉత్సాహంతో అభివృద్ధి పథంలో ఊపందుకున్నాయి. వీణవంక మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీలో 12 వార్డులు ఉండగా, గ్రామపంచాయతీ పాలకవర్గం సహాయ సహకారాలతో, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శి పర్యవేక్షణతో వాడవాడనా మురికి కాలువలపై ప్రత్యేక దృష్టి సారించి, గత 15 రోజులుగా ప్రత్యేక సిబ్బందితో శుభ్రం చేయడం జరుగుతుంది. పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించిన గ్రామ సర్పంచ్ని పలువురు గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. పరుగులు పెడుతున్న పారిశుద్ధ్య పనులపై గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. స్పెషల్ ఆఫీసర్ల పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని, కనీసం గ్రామంలో త్రాగునీరు,మురికి కాలువలు, వీధి లైట్లను పట్టించుకోలేదని, దాదాపుగా రెండేళ్ల స్పెషల్ ఆఫీసర్ల పాలనలో మురికి కాలువలు మట్టి దిబ్బలను తలపించాయని, గ్రామంలోని ప్రతి వార్డుపై నిఘా చేపట్టి, ప్రతి సమస్యపై సిబ్బందికి సూచన చేస్తూ, వీణవంక గ్రామాన్ని అభివృద్ధి పథంలో ఉంచడానికి, గ్రామ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి, గ్రామ ప్రజల సహాయ, సహకారాలతో సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

# భిక్కనూరులో వెల్లువెత్తుతున్న ఆధ్యాత్మిక చైతన్యం

- తెలుగు సంవత్సరం ఉగాదికి సర్వం సిద్ధమైన జండాగల్లి హనుమాన్ దేవాలయం
- యువత సనాతన ధర్మప్రచారంలో ముందుకు
- జండగల్లిలో ధర్మ ప్రచారంలో భాగంగా మైక్ సెట్ ఏర్పాట్లు
- ఆనందం వ్యక్తపరుస్తున్న భక్తులు ముఖ్యంగా యువకులు

భిక్కనూరు మార్చి 15 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



భిక్కనూరు మండల కేంద్రలో ఆధ్యాత్మిక వాతావరణం మునుపెన్నడూ లేని విధంగా వెల్లివిరుస్తోంది. స్థానిక యువత ఏకమై, హైందవధర్మ పరిరక్షణకు మరియు సనాతన సంప్రదాయాలను భావి తరాలకు అందించడానికి యువత ముందుకు రావడం విశేషం. గత కొంతకాలంగా యువత గ్రామంలో ప్రతి కార్యక్రమాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.ముఖ్యంగా శ్రీరామనవమి రోజున ఊరంతా రామనామ స్మరణతో మారుమోగేలా శోభాయాత్రలు చేస్తూ శ్రీ రాముని గూర్చి ఇప్పటి తరానికి తెలిసేలా చేస్తూ మన ధర్మ వైభవాన్ని పునరుజ్జీవం చేస్తూ చైతన్యం కల్పిస్తున్నారు. పరమ భక్తుడు శ్రీ రాముని ప్రియ భక్తుడు “హనుమాన్ జయంతి“భక్తిశ్రద్ధలతో, భక్తిభావం వెల్లివిరిసేలా ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తూ హనుమాన్ భక్తిని ప్రజలకి తెలియజేస్తున్నారు. హైందవ రక్షకుడు మరాఠ యోధుడు శివాజీ. శివాజీ జయంతి రోజున హిందూ ధర్మ రక్షణార్థం పోరాడిన వీరుల స్ఫూర్తిని రగిలించే ఉత్సవాలు చేస్తూ మన సనాతన విలువలను తెలిసేలా చేసున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా సనాతన ధర్మాన్ని గడప గడపకూ చేరువచేస్తూ,ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారు. యువత అడుగులు.. పెద్దల హర్షం నేటి ఆధునిక కాలంలో యువత విలాసాలకు లోనవ్వకుండా, తమ సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవాలనే గొప్ప ఆలోచనతో ముందుకు రావడం శుభపరిణామమని గ్రామ పెద్దలు కొనియాడు తున్నారు. యువతలో వస్తున్న ఈ మార్పును చూసి ఊరి ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భక్తి మార్గంలో యువత నడవడం వల్ల గ్రామంలో శాంతి, ఐక్యత వెల్లివిరుస్తున్నాయని వారు పేర్కొంటున్నారు. భిక్కనూరులో జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక విప్లవం చుట్టుపక్కల గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తోంది. భక్తిమార్గమే ముక్తి మార్గమని యువత నిరూపిస్తున్నారు.

# పారిశుద్ధ కార్మికులు రేపటి చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి


గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 15



రేపటి రోజున చలో హైదరాబాద్ కార్యక్రమానికి పారిశుద్ధ కార్మికులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు అనంతరం వారు మాట్లాడుతూ హక్కుల పోరాటం గురించి పెండింగ్ వేతనాలు చెల్లించాలనీ సీతక్క ఇచ్చిన హామీల ప్రకారం మెయిన్ ఫెస్టో ద్వారా వేతనాలు చెల్లించాలనీ పెంచిన వేతనాలు వచ్చే నెలలో ఒకటో తారీకు వరకు నెల వేతనాలు చెల్లించాలి చలో హైదరాబాదు మా హక్కుల పోరాటం ఇక్కడి వరకు ఆగదు ఎక్కడికైనా వెలుతాం సిఐటియు ఆధ్వర్యంలో నాటు నుండి నేటి వరకు పారిశుద్ధ కార్మికులు డిమాండ్స్ కార్మికులకు రావలసినటువంటి హక్కుల కొరకై ఉద్యమం చేసినప్పుడల్లా పాలకవర్గాలు సన్మానాలతో సరిపెడుతున్నారు అయ్యా సన్మానం అనగానే సంకలు కొడుతున్నారని నేడు ఉన్నటువంటి ప్రభుత్వ యంత్రాంగం గాని ప్రజా పాలకులు గాని అనుకుంటున్నారు కానీ పరిశుద్ధ కార్మికుల పొట్ట కొడుతున్నారని విషయం మరిచిపోతున్నారు దేవుడు ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే అక్కరకు రాణి జీవితం కుటుంబాన్ని పోషించలేని వేతనం ఉద్యోగ భద్రత లేని ఉద్యోగం కనీసం ఇన్సూరెన్స్ కల్పించని ప్రభుత్వం సంవత్సరానికి ఒకసారి ఏ ప్రభుత్వం వచ్చినా ఒక ముఖ్యమంత్రి 30 రోజుల ప్రణాళిక అంటే మరొక ముఖ్యమంత్రి 99 రోజుల ప్రణాళిక అంటారు పరిశుద్ధ కార్మికులకు ఈ సన్మాన కార్యక్రమం ప్రభుత్వం ఎందుకు తలపెట్టింది తెలివితో అధికార పార్టీ పరిశుద్ధ కార్మికులను మభ్యపెట్టడానికే నేల మీద నిప్పు కలిగినట్టుగా ఆరు నెలల జీతం ఉన్నవారికి మూడు నెలల జీతం మూడు నెలల జీతంలో ఉన్నవారికి ఒక్క నెల జీతం ఇచ్చారు పరిశుద్ధ కార్మికులు అందరూ కూడా రేపటికి కార్యక్రమాన్ని విజయవంతం చేసి మాయ మాటలకు కడుపునిండదు కల్లబొల్లి చెబుతున్నటువంటి ప్రజా పాలకుల వ్యవహారాలు తిప్పుకొట్టాలని పరిశుద్ధ కార్మికులు కోరారు ఈకార్యక్రమంలో దమ్మన్నపేట అంజాగౌడ్ అధ్యక్షుడు బరిగెల బిక్షపతి కోశాధికారి సకులవ ఉపాధ్యక్షురాలు ఎల్లవా రాములు బోదయ్య నరసింహులు రాజనర్సు దేవయ్య ఎల్లవా తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచుల సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 15.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని గ్రామపంచాయతీల ఉపసర్పంచుల సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని రాళ్లవాగు వద్ద నిర్వహించిన సమావేశంలో ఎటువంటి ఎన్నికలు లేకుండా ఉపసర్పంచుల సంఘం కమిటీని ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులుగా జానంపేట ఉపసర్పంచ్ దాట్ల రాజేష్‌ను, ఉపాధ్యక్షులుగా తొగ్గూడెం ఉపసర్పంచ్ అచ్చా నవీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఉప్పాకకు చెందిన కోడం రామ్మోహన్‌ను ఎంపిక చేశారు. ట్రెజరర్లుగా భూపాలపట్నం ఉపసర్పంచ్ నిట్టా శిరీష, సీతంపేట ఉపసర్పంచ్ ఆరె స్రవంతి ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా బయ్యారం ఉపసర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, బోటిగూడెం ఉపసర్పంచ్ కొమరం ధనలక్ష్మి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడు దాట్ల రాజేష్ మాట్లాడుతూ మండలంలోని ఉపసర్పంచులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. అలాగే మండలంలో ఆపదలో ఉన్న పేద ప్రజలకు ఉపసర్పంచుల సంఘం తరపున సహాయ సహకారాలు అందించడం సంఘం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఉపసర్పంచులు ఆకుల సందీప్, రావిల్లా నర్సమ్మ, ఎడ్ల సారమ్మ, జిమ్మిడి వెంకటేశ్వర్లు, బోడ తిరుపతి, బొంపెల్లి కిషోర్, కాల్లా చంటి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా మండల నాయకులు పేరం వెంకటేశ్వర్లు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ.....

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు.

పరకాల/గీసుకొండ/ మార్చి 15 తెలంగాణ పత్రిక



వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం కొమ్మాల శివారులో గల గుట్ట పై స్వయంభుగా వెలసిన ఈ క్షేత్రాన్ని కొండల మధ్య కొలువైన కోరికలు తీర్చే స్వామిగా రైతులు నమ్ముతారు రైతుల పంటలను స్వామివారికి సమర్పించడం ఇక్కడ ఆచారం... శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మార్చి 7, 2026 నాటి రథోత్సవంతో తిరిగింది ఈ ఉత్సవాలకు, చుట్టుపక్కల జిల్లాల నుండి భక్తులు భారీగా తరలిరావడంతో కొమ్మాల గుట్టపై భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు వాహన సేవలు, ప్రత్యేక పూజలతో ఆలయం భక్తజన సంద్రమైందని. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, ఆలయ చైర్మన్ విరాటి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాస్ చార్యులు, రామ రామాచార్యులు, విష్ణు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు

- పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన ప్రణవ్



కమలాపూర్ తెలంగాణా పత్రిక ప్రతినిధి (మార్చి 15)

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని నేరెళ్ల గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు , మరియు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ చేస్తున్నా అభివృద్ధి పనితీరు బాగుందని ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే స్పందించి త్వరగా పరిష్కరించడం వలన ప్రజల సమస్యలపై ఆయనకు ఉన్న అవగాహన పట్ల ఆకర్షితులమయ్యామని నేరెళ్ల గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు అల్లాటి రవీందర్ ,నేరెళ్ల గ్రామం మాజీ ఉప సర్పంచ్ తోర్ని చిరంజీవి, ట్రాక్టర్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఆకుల రవీందర్, కాంగ్రెస్ పార్టీలో చేరామని పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా‘మౌటం కుమారస్వామి,యూత్ కాంగ్రెస్ నాయకులు చిరుత సుధాకర్,పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ళ పరుశరాములు, పోతార బోయిన రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



కామారెడ్డి , మార్చి 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంనిజాంసాగర్ మండలం వడ్డేపల్లి గ్రామంలో ఆదివారం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీ కాంతారావు ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేపడుతున్న గృహ నిర్మాణ పథకాలు వారికి స్థిర నివాసాన్ని కల్పిస్తున్నాయని తెలిపారు. అనంతరం జక్కాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.గ్రామ అభివృద్ధికి పంచాయతీ భవనాలు ముఖ్యమైన కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొంటూ, గ్రామస్థుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

# కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు లేక నానా అవస్థలు పడుతున్న వ్యాపారులు





- ఏం కష్టాలు రా స్వామి పల్లెలు పట్టణాలలో గ్యాస్ కొరత
- వంట గ్యాస్ లేక అయోమయంలో మహిళలు
- దిక్కు తోచని స్థితిలో హోటల్ నిర్వాహకులు
- బ్లాక్ మార్కెట్ నీ ఆశ్రయిస్తున్న వైనం టీ స్టాల్లు టిఫిన్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో మూసివేత

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 15:(తెలంగాణ పత్రిక):-

వాణిజ్య అవసరాలకు ఉపయోగించే కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు వంట గ్యాస్ సిలిండర్లు దొరకక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇరాన్ అమెరికా ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధ ప్రభావం చామరు ఉత్పత్తులపై పడటమే ఇందుకు కారణం. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేక హోటల్లో నిర్వాహకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. హోటల్లు, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, గ్యాస్ సిలిండర్లు దొరకక మూతపడే పరిస్థితి నెలకొన్నది. జిల్లాలలో హోటల్లు, టీ స్టాళ్లు, ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్లో, వందలలో ఉన్నాయి ఇవన్నీ కమర్షియల్ గ్యాస్ సిలిండర్ లపై ఆధారపడి నడుస్తున్నాయి. మిర్యాల గూడ పట్టణం మరియు నియోజకవర్గంలోని పలు మండలాలలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు ఆధారంగా పడి నడుస్తున్నాయి. కమర్షియల్ సిలిండర్ లపై ఆధారపడి ఎంతోమంది ఉపాధి పొందుతున్నారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేకపోవడంతో ఇప్పటికే కొన్ని టీ స్టాళ్ళు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు మూత పడ్డాయి. మిగతావి కూడా త్వరలోనే మూతపడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికి నిర్వాహకులు అధిక మొత్తంలో డబ్బులు చెల్లించి బ్లాక్ మార్కెట్లో సిలిండర్లు కొంటున్నారు. కమర్షియల్ సిలిండర్ ధర ఇప్పటి వరకు 1952 ఉండగా ప్రభుత్వము 114రూపాయలు పెంచి దీంతో సిలిండర్ ధర 2066 కు చేరింది. అయినా దొరకకపోవడం లేదు. దిక్కుతోచని స్టీతిలో నిర్వాహకులు బ్లాక్ మార్కెట్ను ఆశ్రయించి అధిక ధరలకు కొంటున్నారు. గ్రామాలలో పట్టణాలలో వంటగ్యాస్ దొరకక ప్రజలు అనేకమైన ఇబ్బందులు పడుతున్నారు.

# ఆరోగ్యం పై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.
- పెద్ద షాపూర్ పి.హెచ్.సి లో ఉచిత ఆరోగ్య శిబిరం.

రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 14 తెలంగాణ పత్రిక.




రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద షాపూర్ గ్రామంలో శనివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా రోగులకు మందులను పంపిణీ చేసింది.ఈ కార్యక్రమం లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ పాల్గొన్నారు.సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ )లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినఉచిత ఆరోగ్య మేళాను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం నాడు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాల ను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం చేరువ చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్రజా పాలనలో భాగంగా గ్రామ స్థాయిలో ఇలాంటి ఆరోగ్య మేళాలు నిర్వహించడం వల్ల సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందని .ఈ మేళాలో పాల్గొన్న గ్రామ ప్రజలకు బిపి, షుగర్ వంటి సాధారణ పరీక్షలతో పాటు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అనారోగ్య సమస్యలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే వైద్యులను సంప్రదించాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సేవలందిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులన, సిబ్బందిని, ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, వైద్యులు, ఆరోగ్య కార్యకర్తల, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు. ఉచిత ఆరోగ్య మేళాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచి దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా పెద్ద షాపూర్ పి హెచ్ సి లో ఉచిత ఆరోగ్యమేలను ఏర్పాటు చేయడం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని ఉచిత మేళాను ప్రారంభించడం సంతోషమన్నారు. గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయం అని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రతి ఒక్కరు ఆరోగ్య మీద దృష్టి సారించాలని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాల వల్ల సామాన్య మానవులకు ఎంతో ఉపయోగకరమన్నారు. గ్రామంలో ఉచిత ఆరోగ్య మేళాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని గ్రామ సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మాన్యువర్ కాన్సిరాం జయంతి ఘనంగా నిర్వహణ





- బహుజనుల రాజకీయ చైతన్యానికి కాన్సిరాం చూపిన మార్గం చిరస్థాయిగా నిలుస్తుంది కురిమెల్ల శంకర్

కొత్తగూడెం ఆర్సి, మార్చి 15 (తెలంగాణ పత్రిక):

కొత్తగూడెం పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన ఉద్యమ పితామహుడు కాన్షిరాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బహుజన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జి కురిమెల్ల శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కురిమెల్ల శంకర్ మాట్లాడుతూ దేశంలో శతాబ్దాలుగా సామాజికంగా, ఆర్థికంగా అణచివేయబడిన బహుజన వర్గాలకు రాజకీయ చైతన్యం కల్పించి ఒక గొప్ప ఉద్యమాన్ని నిర్మించిన మహానేత మాన్యువర్ కాన్సిరాం అని పేర్కొన్నారు. ఆయన చూపిన బాటలోనే బహుజన సమాజం ఐక్యంగా ముందుకు సాగితేనే సమాన హక్కులు, సామాజిక న్యాయం సాధ్యమవుతాయని అన్నారు. కాన్సిరాం జీవితమే అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితం అయిందని, ఆయన సిద్ధాంతాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని కురిమెల్ల శంకర్ తెలిపారు. బహుజన సమాజానికి రాజకీయ అధికారమే అసలైన శక్తి అని కాన్సిరాం చెప్పిన మాటలను యువత గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో బహుజన సమాజాన్ని ఐక్యపరిచి సామాజిక న్యాయం సాధించేందుకు బహుజన్ సమాజ్ పార్టీ మరింత బలంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అంకినీడు ప్రసాద్ హాజరై కాన్సిరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే ఐక్య తల్లిదండ్రుల సంఘం వ్యవస్థాపకులు రత్నాకర్, లోగాని శ్రీనివాస్, కరిష రత్నకుమారి, మెదిని లక్ష్మి, మెండు రాజమల్లు తదితరులు పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు, యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 15, తెలంగాణ పత్రిక



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సిబ్బందికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీ ఏనుగుల కనకయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న సిబ్బంది సేవలను కొనియాడారు.వైద్య పరీక్షలు మరియు రక్షణ సిబ్బంది ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో వారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం విధి నిర్వహణలో భాగంగా ఉపయోగించుకోవడానికి సిబ్బందికి గ్లౌజులు,మాస్క్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మిడిదొడ్డి శ్రీనివాస్ , ఉప సర్పంచ్ పొత్తూరి శైలజ , వార్డు సభ్యులు దమ్మ వెంకటరమణ, జోగు శంకర్ , దయ్యాల రేణుక , కొంకటి సతీష్ పాల్గొన్నారు. వీరితో పాటు ఆశా కార్యకర్తలు ఎం. సుజాత , ఆర్. నీరజ , సుంకపాక అనిల్ మరియు ఏనుగుల అనిల్ కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన రాజన్న సిరిసిల్ల జిల్లా పూసల సంఘం కమిటీ




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 15, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా పూసల సంఘం వారు ఆదివారం రోజున నిర్వహించిన సిరిసిల్ల జిల్లా పూసల సంఘం ఎలక్షన్లో భాగంగా పూసల సంఘం కమిటీని ఎన్నుకున్నారు ఇందులో భాగంగా మొదటగా సిరిసిల్ల జిల్లా పూసల సామ్ అధ్యక్షుడిగా మద్దివేణి లక్ష్మణ్ గొల్లపల్లి వాస్తవ్యులు ఎన్నికయ్యారు అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మద్దివేణి శ్రీధర్ గొల్లపల్లి వాస్తవ్యులు ఎన్నిక య్యారు మరియు సిరిసిల్ల జిల్లా పూసల సంఘం ఉపాధ్యక్షులుగా ఖమ్మం శ్రీనివాస్ ఎన్నికయ్యారు జిల్లా కోశాధికారిగా నాగిశెట్టి శ్రీనివాస్ ఎన్నికయ్యారు చివరిగా వర్కింగ్ ప్రెసిడెంట్గా ఖమ్మం గణేష్ వేములవాడ వాస్తవ్యులు ఎన్నికయ్యారు వీరిని జిల్లాలోని పలువురు సంఘ సభ్యులు సన్మానించి సత్కరించారు నూతనంగా ఎన్నికైన సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాలోని పూసల కులస్తులకు తను పదవిలో ఉన్నా లేకున్నా కుల సేవకై అన్ని విధాల సహాయ సహకార అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలలా సంఘ అధ్యక్షులు‘ ఉపాధ్యక్షులు‘ ప్రధాన కార్యదర్శులు‘ కోశాధికారులు కార్యవర్గ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని ఎలక్ట్రిషన్ మృతి.

రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 15 తెలంగాణ పత్రిక.



రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని ఎలక్ట్రిషన్ మృతి చెందిన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ గగన్ పహడ్ కు చెందిన పాలమూరు విజయ్ ఆదివారం నాడు ఉదయం శంషాబాద్ వైపు వస్తుండగా మార్గమధ్యంలో ముచ్చింతల వద్ద కారు ఆపి జాతీయ రహదారి దాటి వెంగమాంబ హోటల్లో టిఫిన్ తినడానికి వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తును ప్రారంభించారు.

# మానవత్వం చాటుకున్న కాంటెస్టెంట్ కౌన్సిలర్



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా పెబ్బేరు, మార్చి 15:

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో హృదయాన్ని కదిలించే ఘటన చోటుచేసుకుంది. జంగాల ఈశ్వరమ్మ అనే మహిళకు సొంత ఇల్లు లేక పూరి గుడిసెలో నివసిస్తూ జీవనం సాగిస్తుండగా పనుల నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో గుడిసె అకస్మాత్తుగా అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనలో ఆమెకు చెందిన పెన్షన్ పత్రాలు, ఆధార్ కార్డులు, కొంత నగదు పూర్తిగా కాలిపోవడంతో బాధితురాలు తీవ్ర ఆవేదనకు గురయ్యింది. సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులకు విన్నవించినప్పటికీ తక్షణ స్పందన లేకపోవడంతో నిరాశ చెందిన ఆమె పరిస్థితిని తెలుసుకున్న ఏడవ వార్డు కౌన్సిలర్గా గతంలో పోటీ చేసిన చింతకుంట సురేష్ వెంటనే స్పందించారు. మానవతా దృక్పథంతో బాధితురాలికి నగదు సహాయం అందించడంతో పాటు ఆమెకు మనోధైర్యాన్ని కల్పించారు. అలాగే కాలనీలోని ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తనకు తెలియజేయాలని, ఎప్పుడూ తమ వెన్నంటే ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపుఓటములు సహజమని, కౌన్సిలర్గా ఓడిపోయినా ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుంటానని తెలిపారు. కాలనీలో ఎదురయ్యే సమస్యలను ప్రజాప్రతినిధులతో చర్చించి తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. సురేష్ చేసిన సహాయంపై స్థానిక కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయన మానవత్వాన్ని ప్రశంసించారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి హాజరైన సంగీతం శ్రీనివాస్



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 15**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ హాజరయ్యారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, ఎల్లారెడ్డిపేట బ్లాక్ అధ్యక్షులు దోమటి నరసయ్య, సిరిసిల్ల బ్లాక్ అధ్యక్షులు సూర దేవరాజు, పర్ష హన్మండ్లు, గ్రామ శాఖ రామచంద్ర రెడ్డి, మాజీ ఎంపిటిసి పరుశురాములు, ఎల్లారెడ్డిపేట మండలం అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ సిరిసిల్ల టౌన్ అధ్యక్షులు పోగుల దేవరాజు రెడ్డి, యూత్ కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ మాజీ అధ్యక్షులు చిందం శ్రీనివాస్, బీసీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి సలంద్రి వేణుగోపాల్, ఎర్ర కిషన్ గౌడ్, మల్లయ్య, ప్రవీణ్, సత్యం, విజయ్, ఎల్లారెడ్డి, రమేష్, రాజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పంతం సురేష్ తదితరులు హాజరయ్యారు.

## తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి



**మాడుగులపల్లి/నల్గొండ/మార్చి 15:(తెలంగాణ పత్రిక):-**

తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికులు మృతి చెందిన ఘటన ఆదివారం మాడుగుల పల్లి మండలం చెరువుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. చెరువుపల్లి గ్రామనికి చెందిన కొమ్మగోని సైదులు తాటికల్లు గీసి విక్రయిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ప్రతి రోజు మాదిరిగానే ఆదివారం సాయంత్రం తాటిచెట్టు ఎక్కి కళ్ళు గీసే క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారీ కిందపడ్డాడు ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు గమనించిన స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకొని చూడగా అతను అప్పటికే మరణించినట్లు తెలుసుకున్నారు.

## తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఎర్రబెల్లి స్వర్ణ



**(తెలంగాణ పత్రిక) మార్చ్ 15**

తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ఆదివారం రోజున గాంధీ భవన్ లో మొగిలి సునీత రావు దగ్గరి నుండి బాధ్యతలు స్వీకరించారు. ముఖ్య అతిథులుగా, జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మంత్రులు, తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కమలాక్షి రాజన్, మయూరి సింగ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ ఒక దేశం లేదా రాష్ట్రం నిజంగా అభివృద్ధి చెందిందా లేదా అన్నది అక్కడి మహిళల స్థితిని బట్టి తెలుస్తుందని చాలా మంది మహిళలు బలంగా ఉంటే సమాజం బలంగా ఉంటుంది. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యలో ముందుకు వెళితేనే రాష్ట్రం నిజమైన అభివృద్ధి సాధిస్తుంది అన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలను పరామర్శించిన నల్లమోతు సిద్ధార్థ

**మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 15:(తెలంగాణ పత్రిక):-**

అనారోగ్యం మరియు శస్త్రచికిత్సల అనంతరం కోలుకుంటున్న పార్టీ కార్యకర్తలను అభిమానులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ఆదివారం పరామర్శించారు. వాడపల్లి గ్రామనికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తకు మెదడులో రక్తం గడ్డకట్టి, ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న దాసరి శ్రీనివాస్ యాదవ్ ని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మనోధైర్యాన్ని నింపారు. త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. దామరచర్ల గ్రామం కంటి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాలు నాయక్ ని పరామర్శించారు. శస్త్రచికిత్స తదనంతర జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తమ నాయకుడు స్వయంగా ఇంటికి వచ్చి పరామర్శించడం పట్ల శ్రీనివాస్ యాదవ్, మాలు నాయక్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి.యూసుఫ్, అంగోతు హతిరాం నాయక్, కుందూరు వీరకోటి



రెడ్డి, ఆలేటి సంధ్య సుదర్శన్,సోము సైది రెడ్డి, బాల సత్యనారాయణ, రాయికింది సైదులు, రాంరెడ్డి, కామేపల్లి అనంతలక్ష్మీ, శ్రీనివాస రెడ్డి, లాల్ అహ్మద్, జహంగీర్, భాస్కర్, కొండలు, ఒర్సు శ్రీను, ఎం ఎన్ రావు, సుధాకర్, బారేడ్డి వెంకట్ రెడ్డి,రఫీ భాయ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు ముఖ్య అనుచరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు





**- ప్రజా సేవలో ముందుండే నాయకుడు నామ: ఎమ్మెల్సీ తాత మధు**

**- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు**

**(తెలంగాణ పత్రిక) మార్చి 15**

బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఆదివారం నాడు ఖమ్మం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాత మధుసూదన్ కేక్ కట్ చేసి నామకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాత మధు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావుకు జిల్లా పార్టీ తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవలో నామ చేసిన కృషిని కొనియాడారు. ప్రజా జీవితంలో మరింత సేవ చేస్తూ, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం, కేటీఆర్ నాయకత్వంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నామ జన్మదిన వేడుకలు శనివారం అర్ధరాత్రి నుంచే ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాత్రి 12 గంటలు దాటగానే కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ నామకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలు ప్రాంతాల్లో యువకులు భారీ కేక్‌లను కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరిపారు. అలాగే ఆదివారం ఉదయం నుంచే పలు దేవాలయాల్లో నామ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, పగడాల నరేందర్, మాజీ సర్పంచ్ మెంటెం రామారావు ఆధ్వర్యంలో ఖమ్మం జీవన్ సంధ్య వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని ఖమ్మం, సత్తుపల్లి, పాలేరు, వైరా, మధిర, కొత్తగూడెం, అశ్వారావుపేట తదితర నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో కేక్ కటింగ్ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో పండ్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. అనాథ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. పేదలకు భోజనం అందించేందుకు పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వైరా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నామ పుట్టిన రోజు సందర్భంగా ఇఫ్తార్ విందు కూడా ఏర్పాటు చేశారు. నామ నాగేశ్వరరావు రాజకీయాల్లోకి రాకముందు నుంచే ప్రజా సేవలో ముందుండే వ్యక్తి అని అభిమానులు తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా పలువురు నాయకులు స్మరించుకున్నారు. రాజకీయంగా మాత్రమే కాకుండా సామాజిక సేవలో కూడా నామ ముందుండి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన నాయకుడిగా నామ నాగేశ్వరరావు పేరు నిలిచిపోయిందని అభిమానులు అన్నారు. నామ నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో మరింత కాలం ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ అభిమానులు, శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషాబోయిన వీరన్న, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, తోట రామారావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, భాషాబోయిన వీరన్న, కనగాల వెంకట్రావు, నాయకులు బోజెడ్ల రాంమోహన్, పెనుగొండ ఏడుకొండలు, తన్నీరు రవి, ముత్యాల వెంకటఅప్పారావు, కోటి అనంతరాములు, బంకా మల్లయ్య, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, మందడపు వెంకటేశ్వరరావు, కోడె బాబు, కనగాల వెంకటేశ్వర్లు, నామ వెంకన్న, కొత్తపల్లి నాగార్జున, కోటేష్, బలుసు మురళి కృష్ణ, మహమ్మద్ రఫీ, మహిళా నాయకురాలు చిత్తారు ఇందుమతి, ఎమ్మెల్సీ తాత మధు పీఏ సుమంత్, మాజీ ఎంపీ నామ వ్యక్తిగత కార్యదర్శి గోపాళం నాగరాజు, యువ నాయకులు పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్ బాబు, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, పగడాల రవి, షారుఖ్, మునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## త్రీ టౌన్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు ముఖ్య అతిథిగా డాక్టర్ తుమ్మల యుగంధర్





**(తెలంగాణ పత్రిక) మార్చి 15**

ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరుల కోసం ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఖమ్మం నగరంలోని నయాబజార్ స్కూలు గ్రౌండ్స్‌లో ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఉపవాస దీక్ష ద్వారా ఆత్మ నియంత్రణ, సేవా భావం, సహనాన్ని పెంపొందించుకోవాలని సూచించే పుణ్యకాలమని అన్నారు. సమాజంలో మత సామరస్యాన్ని, సోదరభావాన్ని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. త్రీ టౌన్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముస్లిం సోదరులతో సౌహార్ద వాతావరణంలో ఇఫ్తార్ విందును నిర్వహించడం తమకు ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అన్ని మతాల ప్రజల ఐక్యతకు కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మికత, సోదరభావం నడుమ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునకొల్లు నీరజ,డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, త్రీ టౌన్ కాంగ్రెస్ పార్టీ లీడర్లు నాళం సతీష్ మహమ్మద్ ఆశ్రిఫ్, ధనాల రమణ, బాణాల లక్ష్మణ్, బొమ్మ ఉదయ్, కోడుమూరి ఉమేష్, పత్తికొండ శ్రీనివాస్, అల్లే సాయి కిరణ్ , లతీఫ్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143